డిసెంబర్ - 2016

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**స్రామాట్ కొడవటికంటి**

**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 150/-

పోషక చందా రూ. 1000/-

జీవిత చందా రూ. 3000/-

విడి ప్రతి రూ. 15/-

**మా చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత
పోస్ట్‌బాక్స్ నెం. 28
ఒంగోలు - 523001
ఫోన్ : 08592-231281
సెల్ : 9704255416

## లోపలి పేజీల్లో...


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| లియో టాల్‌స్టాయ్ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| బైబిలు ప్రాముఖ్యత | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| క్రిస్మస్ - యేసు ఎక్కడ? | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 09 |
| యేసుతల్లి మరియ దయాప్రాప్తురాలా నీకు శుభము | శ్రీమతి రేచల్ జోసఫ్ | 10 |
| | శ్రీమతి మాధురిమరియన్ | 11 |
| క్రిస్మస్ పండుగ కాదు - మహా పండుగ | బ్రదర్ కె. స్రామాట్‌గారు | 13 |
| గొఱ్ఱెల కాపరులు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 14 |
| బాంబులు పట్టిన చేతిలో బైబిల్ | మైఖేల్ విజయకుమార్ సాక్ష్యము | 16 |
| లోకంతీరు | ఇమ్మానియేలు రాజేంద్ర | 18 |
| క్రిస్మస్ వాస్తవగాథ మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |


India Evangelistic & Relief Fellowship

| EVANGELISM | RELIEF |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelistic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Lepers Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International Ministry | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

క్రైస్తవులందరూ అత్యంత ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వచ్చేసింది. ఏ మాత్రం మార్పు లేదు, అదే తంతు, కొత్తబట్టలు, పిండివంటలు, బిరియానీలు, అంతా బిజీబిజీ. యేసు పుట్టిన రోజు పండుగ యేసు లేకుండానే జరుపుకోవడం షరా మామూలే. ప్రపంచంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి మార్పు యేసుక్రీస్తు రెండవ రాకడ సమీపంగా ఉన్నదని తెలియజేస్తుంది. మన దేశంలో కూడా గత కొంతకాలంగా తీవ్రమైన అలజడి, నోట్లరద్దు వల్ల దేశమంతా అల్లాడిపోతుంది. నగదు రహిత సమాజం దేవుని రెండవ రాకడకు ముంగుర్తు. మనం ఎంత బిజీగా ఉన్నా, ఎన్ని పండుగలు చేసుకున్నా, దేవుని ప్రవచనాల నెరవేర్పులను నిశితంగా గమనిస్తూ, దేవుని రెండవ రాకడకు మనల్ని మనం సిద్ధం చేసుకోవాలని కోరుతున్నాను.

గత నెల నుండి ప్రారంభించిన 'పాఠకుల పేజీ' ని ఉపయోగించుకొని చందాదారులు మీ కుటుంబ సభ్యుల యొక్క జన్మదిన శుభాకాంక్షలను పత్రికాముఖంగా తెలియజేయవచ్చును. చందా కట్టని వాళ్ళు, చందా కట్టటం ద్వారా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచినట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. చందాదారుల వివరాలను పత్రికా ముఖంగా ప్రచురిస్తున్నాము. ఒకవేళ మీరు చందా కట్టినప్పటికీ మీ పేరు చందాదారుల లిస్టులో లేనట్లయితే వెంటనే మాకు తెలియజేయండి. బైబిల్ క్విజ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని బైబిల్‌జ్ఞానం సంపాదించుకోవాలని కోరుతున్నాను. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమేన్!

–ఎడిటర్

## క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సీరియల్

# బర్నబా

**(అపొస్తలుడు రెండవభాగం)**

7

**- కొడవటికంటి**

పౌలు బర్నబా వైపు చూచునప్పుడు బర్నబా తన ముఖం ప్రక్కకు తిప్పుకున్నాడు. మార్కు వైపు చూస్తూ "నాగటి మీద చెయ్యి పెట్టివెనుక తట్టు చూడు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు" అని అక్కడ నుండి లేచి వెళ్ళిపోయాడు. బర్నబాకి తన మేనల్లుడు మార్కును చూడగానే ఎక్కడ లేని జాలి కలిగింది. మార్కు దగ్గరగా వచ్చి ప్రేమగా తల నిమిరి "నీకు యెరూషలేము వెళ్ళాలని ఉంటే వెళ్ళు" అని అన్నాడు.

ఫెర్గె నుండి సెస్టస్ నది మీద దాదాపు నూటయాభై మైళ్ళు ఉత్తరంగా ప్రయాణం చేసి పంఫూలియ చేరారు. వారి పడవ మహా ప్రసిద్ధి చెందిన 'డయానా' అనబడే కన్యదేవత ఆలయం వద్ద ఆగిపోయింది. ఈ దేవతనే అర్తమగు దేవత అని పిలుస్తారు. సెస్టస్ నది నుండి ఒడ్డుకు వస్తూ తూర్పుగా చూసిన బర్నబాకు తార్సు పర్వతాలు తన ఎడమ ప్రక్క దగ్గరగా వచ్చినట్లు అనిపించింది. కొంచెంసేపు తూర్పు ఎటు? పడమర ఎటు? అన్నట్లు అనిపించింది.

"ఒకప్పుడు ఈ ప్రాంతమంతా" అంటూ ప్రారంభిం చాడు పౌలు. "దోపిడి దొంగలకు స్థావరం. పొంపే చక్రవర్తి పరి పాలించేటప్పుడు చాలా వరకు వారిని అణచివేశాడు. చలికాలంలో ఇక్కడ విపరీతమైన మంచు కురుస్తున్నందున ఈ కొండలన్నీ మంచు క్రింద మాయమైపోతాయి" అంటూ ఎడమ ప్రక్కన ఉన్న నల్లని శిఖరాన్ని చూపిస్తూ అదే అంతియొకయ అన్నాడు పౌలు.

"ఎన్ని అంతియొకయలు ఉన్నాయి?" అడిగాడు బర్నబా. "పన్నెండు నుండి పదహారు దాక. ఈ గ్రీకు దేశం మొత్తం మీద అందంగా ఉన్న ప్రతి పట్టణానికి సెల్యూకస్ నికటార్ తన తండ్రి 'అంటనికస్' గౌరవార్థం ఆయన పేరు పెట్టారు. అదిగో ఇప్పుడు పూర్తిగా కనబడుచున్న పిసిదిని అంతియొకయ పట్టణాన్ని బర్నబాకు చూపించాడు. అక్కడ నివసించే గొప్పవారంతా పదవీ విరమణ చేసిన రోమా సైనికాధికారులు. వీరు ఎక్కువగా గ్రీకు భాష మాట్లాడతారు. అధికార భాష మాత్రం లాటిన్. ఈ గలతీ దేశమంతా అంతే" చెప్పాడు.

ఇప్పటికి దాదాపు అయిదు మైళ్ళు నడిచారు. బర్నబా పౌలు ముఖంవైపు చూశాడు. పట్టణాన్ని ముట్టడి వేయ దానికి సిద్ధమవుతున్న సైన్యాధ్యక్షునివలె కనిపించాడు. ఇప్పటికి నాలుగువందల సంవత్సరాల క్రితం రాజ్యకాంక్షతో పట్టణా లను, దేశాలను జయించటానికి బయలుదేరిన అలెగ్జాండరు దేశాలను జయించే కొలది తన ఆయుష్షుని తగ్గించుకున్నాడు. లక్షలాదిమంది జీవం హరించాడు. అయితే లక్షలాది మందికి జీవం అందించటానికి బయలుదేరిన ఈ కథానాయకుడు దేశాలు దాటే కొలది ఆయుష్షు పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. ఎవరీ పౌలు? ఒకప్పుడు శిష్యులను వెదకి వెదకి హింసించిన వాడేనా? అనుకున్నాడు. సౌలు కొంచెం ప్రక్కగా నడచి సెలయేరు వైపు వెళ్తున్నాడు.

దేవుని ఏర్పాట్లు ఎంత విచిత్రమైనవి. ఒక సంఘటన తర్వాత ఒకటి ఒకదానికి ఒకటి ముడివేసికొనినవి. ప్రభువు శిలువ ఎక్కినప్పటి నుండి ఈ ప్రపంచంలో ఈ భూమి మీద నివశించే అన్ని జాతుల వారిని ఏ విధంగా తన వైపు ఆకర్షించుకొంటున్నాడు. యెరూషలేములో స్తెఫను హత సాక్షిగా మారటం, దమస్కులో పౌలు బాప్తిస్మం తీసికోవటం, సిసారియాలో రోమా సైనికాధికారి, అన్యుడు సున్నతి లేకుండా బాప్తిస్మం తీసికోవడమే.

సిరియా అంతియొకయలో శిష్యులు మొదటిగా క్రైస్తవులని పిలువబడటం. ఇప్పుడు ఈ పిసిదినియ అంతియొకయలో రోమా సైనికులు అన్యుల మధ్య సేవ ప్రారంభం. ఇదంతా సృష్ట్యారంభమందే దేవుని ఏర్పాటు.

ప్రతి పట్టణమునకు ముఖ్యమైన వీధి తిన్నదిగా, విశాలంగా ఉంటుంది ఈ పట్టణము కొండ మొదలులో ఉన్నప్పటికి పట్టణములో ప్రవేశించిన తర్వాత అలా అనిపించ లేదు. రాత్రులు వెలుతురుకై దీపస్థంభాలు, మంచినీటి కొరకై కుళాయిలు ఉన్నాయి. సత్రంలో మంచి వసతి దొరికింది.

ఆ రోజంతా విశ్రాంతి తీసుకొని మరునాడు దేరాలు కుట్టే ఒక ఆసామిని కలిశారు. రోజు వేతనము మీద పౌలు ఒప్పందం కుదుర్చుకున్నాడు. యూదులు నివసించే ప్రాంతం పట్టణానికి తూర్పుగా ఉన్నది. సమాజమందిరం చాలా అందంగా కట్టబడి ఉంది. సమాజమందిరం అలంకరణను బట్టి, కట్టుబడినిబట్టి ఆ పట్టణంలోని యూదులు ఎంత ధనవంతులో ఎంత విద్యా వంతులో తెలుసుకోవచ్చు. సబ్బాతు ఇంకా రెండు రోజులు ఉన్నది. సమాజమందిరం ప్రక్కనే అధికారి ఇల్లు ఉంది. ఆయనతో కొంచెంసేపు మాట్లాడి తమ బసకు వచ్చారు.

సబ్బాతు దినం ఉదయం సమాజమందిరంలో వెనుక భాగంలో కూర్చున్నాడు. సమాజమందిరంలో స్త్రీలకు ప్రవేశం లేదు. వారికి పైభాగన స్థలం కేటాయిస్తారు. వారు ఏ కార్యక్రమంలోనూ పాల్గొనరు. ప్రారంభంలో రెండు కీర్తనలు పాడిన తర్వాత మోషే ధర్మశాస్త్రం, ప్రవక్తల లేఖనాలు చదివిన తర్వాత సమాజమందిరపు అధికారి పౌలుని బర్నబాని సమాజమునకు పరిచయము చేసి, “సహోదరులారా! ప్రజలకు మీరు ఏదైనా బోధన వాక్యము చెప్పవలెనని యున్న యెడల చెప్పుడి” అన్నాడు.

అప్పుడు పౌలు లేచి నిలబడి చేసైగచేసి “ఇశ్రాయేలీయులారా దేవునికి భయపడువారలారా! వినుడి”, అని మొదలు పెట్టిన కొంచెంసేపటికే ప్రజలు నిశ్శబ్దులై అధికార యుక్తమైన రబ్బీ స్వరమును గుర్తించారు. ఐగుప్తు దేశము నుండి మొదలు పెట్టి న్యాయాధిపతులు, ప్రవక్తలు రాజును కోరుకోవడం, ఆ రాజులలో దావీదును దేవుడు కోరుకొని అతని సంతానంలో నుండి క్రీస్తు రాక, క్రీస్తు రాకపూర్వము యోహాను మారుమనస్సునకై బాప్తిస్మం, యెరూషలేములోని ప్రధానులు గ్రహించకపోవడం వలన యేసును శిలువ మరణమునకు అప్పగించుట ద్వారా లేఖనములు నెరవేర్చిరి. సమాధిని జయించి మరణమును జయించిన యేసుని నమ్ముడని చెప్పి ముగించాడు.

మరుసటి విశ్రాంతి దినమున పూర్తిగా ఆ పట్టణమంతయు దేవుని వాక్యము వినుటకై సమాజమందిరమునకు కూడి వచ్చిరి. యూదులు జనసమూహమును చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు పౌలు చెప్పిన వాటికి అడ్డుతగులుచుండిరి. అప్పుడు బర్నబా లేచి “దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట అవసరము. అయినను మీరు దీనిని త్రోసివేసి మిమ్మును మీరే నిత్యజీవమునకు అపాత్రులు గావించుకొనుచున్నారు” అన్నాడు.

అప్పుడు పౌలు “ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్ళుచున్నాము. ఎందుకంటే, ఇదిగో నీవు భూదిగంతములకు రక్షణార్థంగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నానని ప్రభువు మాకాజ్ఞాపించి యున్నాడు” అన్నాడు. అప్పుడు అన్యజనులలో అనేకులు పౌలుని, బర్నబాని తమ యొద్ద బసచేయుటకు ఆహ్వానించారు. ఇలా కొన్ని దినములు గడచినవి. క్రైస్తవ మతం యూదా మత చెర నుండి విడిపింపబడి ప్రపంచంలోని మానవాళికంతటికి సంబంధించినదిగా రూపుదిద్దుకొన్నది.

ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్ళుచున్నామని పౌలు పలికిన మాట యూదా సమాజమందిరపు ద్వార బంధములు ఛేదించుకొని వెలుగులోనికి వచ్చింది. పిసిదినియ అంతియొకయలోని యూదులు అపొస్తలులను వెళ్ళకొట్టుటకు ఒక మార్గము కనుగొన్నారు. అదేమి టంటే ఆ పట్టణంలోని ఘనులైన వారి భార్యలకు, కుమార్తెలకు అపొస్తలులు దేవదూషణ చేయుచున్నారు అని అపొస్తలులను సంఘవ్యతిరేకులుగా చెప్పారు. ప్రతి సమాజమందిరంలోను దేవుని నమ్మిన అన్యజనాంగం ఉన్నారు. వారు పౌలు చెపుతున్న శాశ్వత రాజ్యం రోమాలోని చక్రవర్తికి వ్యతిరేకమైనదని చెప్పారు. అంతేకాక అపొస్తలులు నడచి వెళ్ళేటప్పుడు రాళ్ళు రువ్వేరు.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# ఆల్బర్ట్



## (లియో టాల్‌స్టాయ్)

జేబులో పైసా లేకుండా ఇప్పుడు అతను ఎక్కడికి వెళ్ళి ఏమి చేస్తాడు అనుకున్నాడు డెలినోవ్. ఈ చలిలో పై దుప్పటి లేకుండా ఎలా? జాకర్‌ను పంపించి దుప్పటి ఇప్పిద్దామనుకున్నాడు. కాని అప్పటికే చాలా ఆలస్యమైంది. బయట ఎక్కువ చలిగా ఉన్నదా? అన్నాడు జాకర్‌తో.

మంచు చాలా ఎక్కువగా పడుతుందయ్యా నేను చెప్పటం మరిచాను. కట్టెలు కొనాలయ్యా అన్నాడు జాకర్.

అల్బర్టుకు తను త్రాగిన మద్యము వలనను, జాకర్‌తో తగాదా వలనను అతని శరీరంలో విపరీతమైన వేడిపుట్టి బయట చలి అతనిని బాధించలేదు. కొంచెంసేపటికి అతని కాళ్ళు బరువెక్కాయి. కడుపు బిర్రుగా ఉన్నది. తలెత్తి డెలినోవ్ మిద్దెను చూసి వీధి విశ్రాంతి దీపాలతో ఉండటం చూచాడు. పైన చంద్రుని వెన్నెల బాగుంది. అతని కాళ్ళు అతను కోరిన విధంగా కాక అడ్డదిడ్డాలుగా పడుతున్నాయి.

తరువాత ఓ స్టీమ్‌బోటులో రష్యా రావటం, ఒక షాపులో సరదాగా పాటలు పాడటం తన కాళ్ళు ఎటుపోతున్నాయి' అనుకున్నాడు. ప్రక్కనున్న గోడకి గుద్దుకున్నాడు. కొంచెం మైకం కమ్మినట్టుగా ఉంది. కళ్ళు తెరిస్తే ఎదురుగా పెద్ద మిద్దె. ఆ మిద్దె తన దగ్గరకు వస్తుంది. లోపల లైట్లు ఆరిపోయాయి. లేచి ఆ బంగళా ప్రవేశద్వారం వరకు నడిచి ముందుకు వెళ్ళాడు. ఓ పెద్ద స్టేజి. చిన్న చిన్న మనుష్యులు. ఎవరు మీరు అన్నారు. వాళ్ళు స్టేజిమీదున్న ఓ వ్యక్తిని చూపించాడు. పెట్రో ఇక్కడికెప్పుడు వచ్చావు అన్నాడు అల్బర్టు.

ఎదురుగా ఉన్నా నువ్వు చూడటం లేదు అన్నాడు పెట్రో.

మనమందరము పూజించే పరిశుద్ధ అగ్ని అందరినీ తగలేసింది అన్నాడు అల్బర్టు.

నువ్వు మోకాళ్ళ మీద నిలుచుని... అని పెద్దగా అరిచాడు.

నేను నిలుచోని? అని అన్నాడు. ఆ మూలలో నుండి ఎవరు కూర్చులేని ప్రశ్నలు అన్నీ ఒకదానితో ఒకటి పొసగటం లేదు. మీకు తెలియదా నువ్వు డబ్బు అప్పు తీసుకొని తీర్చలేదని నాలుగు రోజుల క్రితం నాటకశాలలో నుండి నిన్ను వెళ్ళగొట్టారని, అన్నా ఇవానోవ్నా నీ మీద పోలీసులకు ఫిర్యాదు చేసిందని అన్నారు.

అయితే నా తరపున నువ్వే మాట్లాడు. నా సంగతంతా తనకు తెలుసు కదా అని కూలబడ్డాడు అల్బర్టు.

పెట్రో (ఆల్బర్టు స్నేహితుడు) డెలినోవ్‌తో నీకు అల్బర్టును గురించి ఏమి తెలుసు. అతని జీవితం నీవు జీవించావా? అన్నాడు.

అతను ఒక స్నేహితుని దగ్గర డబ్బులు అప్పుచేసి ఎగవేశాడు. మరొక స్నేహితుడి దగ్గర వయొలిన్ తీసుకొని కుదువపెట్టాడు అన్నాడు డెలినోవ్.

అదంతా నిజమే అయినా ఇవన్నీ డెలినోవ్‌కి ఎలా తెలుసు? అని అనుకున్నాడు. దేవా! ఇవన్నీ నిజమే నేనెందుకు ఇలా చేశానో నీకు తెలుసు.

ఆల్బర్టు పెట్రో దగ్గరికి వెళ్ళి అతనిని ముద్దుపెట్టుకోవా లనుకున్నాడు. అయితే పెట్రో ఇక్కడికి రావద్దు నీవెవరివో నాకు తెలియదు అని అరిచాడు.

నాలుగు రోడ్లు కలిసే చోట పోలీసు నిలబడి నువ్వు బాగా త్రాగుడులో ఉన్నావు. నువ్వు అక్కడికి చేరలేవు. అటు పో అని అరిచాడు. ఆల్బర్టు నిలిచి చుట్టూ చూశాడు. అన్నా ఇవానోవ్నా ఇంటికి చాలా దగ్గరలో ఉన్నాడు. ఆఖరిగా తను జాకర్‌తో పోట్లాడడం మరలా తన కళ్ళముందు కనబడింది. వాకిలి దగ్గరకు వెళ్ళాలంటే ఇంకొంచెం నడవాలి అనుకున్నాడు. బండ్లు, స్లెడ్జి బండ్లు వాకిట్లో ఉన్నాయి. తలుపు దగ్గరకు వెళ్ళి గంట తాడు లాగాడు. ఓ పనిపిల్ల తలుపు దగ్గరికి వచ్చి కోపంగా చూసింది. నిన్ను లోపలికి రానివ్వొద్దని చెప్పారు. వెళ్ళు అని తలుపు దడాలున మూసింది. వాయిద్యములు, స్త్రీల ధ్వనులు వినిపించాయి. అల్బర్టు మెట్ల మీద కూలబడి గోడకు తల ఆనించాడు. కళ్ళు మూసుకున్నాడు. వెంటనే

అందమైన స్వప్నము మొదలైంది. అంతలో ఎవరో నీవు మంచి వాయిద్యగాడివి అని అనడం వినిపించింది. ఇతను చాలా ఉత్తముడు అని ఎవరో అంటున్నారు. నేను హాలు వద్దకు వెళ్లాను. వెధవ అక్కడే ఉంటాడు అనుకున్నాడు. అక్కడ ఎవరూ లేరు. ఇందాక పెట్రో నిలుచున్న చోట తనే నిలుచున్నాడు. అక్కడ పియానో వద్ద కూర్చుని వాయించసాగాడు. కొంచెంసేపటికి అలసిపోయాడు. కొంచెందూరంలో బెల్ మ్రోగుతుంది. కాని ఆ మోత మాటలవలె ఉన్నాయి.

నువ్వు అతనిని తృణీకరిస్తున్నావు. కాని ఇతను వయొలిన్ వాయించడంలో అగ్రగణ్యుడు అంటుంది. ఓ గంట ఆ మాటలు విని వాయించటం ఆపి, నిలుచుని రెండు చేతులు ఆకాశం వైపు ఎత్తాడు. హాలులో ఇంకెవరు లేరు. సడన్‌గా మసకగా ఓ స్త్రీ కనిపించింది. మంచము మీద చేయి వేసి జాలిగా చూసింది. ఆ చూపు చూసి తను తప్పు చేసినట్లుగా అనుకున్నాడు.

ఆమె అతనిని ప్రక్కగా నడిపిస్తుంది. అక్కడ ఎవరూ లేరు. మెడలో హారముతో తను హృదయములో ఆరాధించిన ఆమె ఎటు చూసినా చందమామలే, నీవే, ఆల్బర్టు ఆమెతో కలిసి ఓ చందమామ మీద పడ్డాడు. అతని కౌగిలిలో ఉన్నది. చెప్పలేని సంతోషం అనుభవించాడు. ఇది కల కాదు కదా అనుకున్నాడు. ఇది యధార్థం కంటే యధార్థం.

నీవెందుకు ఏడుస్తున్నావు? అని ఆమెనడిగాడు. ఆమె నిశ్శబ్దంతో దుఃఖముతో అతనిని చూసింది. ఆ చూపు ఆల్బర్టుకు అర్థమయ్యింది. అయితే నేను బ్రతికే ఉన్నాను కదా! ఇది ఎలా యధార్థమవుతుంది అన్నాడు.

ఆమె జవాబు చెప్పకుండా కదలకుండా ముందుకు చూస్తుంది.

ఇది భయంకరం. నేను బ్రతికి ఉన్నానని ఆమెకు ఎలా తెలుస్తుంది. భయంతో ప్రభువా నేను బ్రతికే ఉన్నాను. నేను బ్రతికే ఉన్నాను ఆమెతో చెప్పండి అనుకున్నాడు.

ఇతను ఘనుడు, గొప్పవాడు అని ఎవరో అంటున్నారు. కాని ఏదో తనను గట్టిగా ఒత్తుతున్నది. చందమామ లేక నీళ్ళయినా అయి ఉండాలి. ఆమె కౌగిలి కాని ఆమె కన్నీరు కాని అతనికి అర్థం కాలేదు. కాని అందరికి అర్థమయ్యే టట్లుగా చెప్పలేనని తెలుసుకున్నాడు.

అన్నా ఇవానోవ్నా ఇంటికి వచ్చిన ఇద్దరు అతిథులు వాకిట్లో పడివున్న ఆల్బర్టును తట్టుకొని పడబోయారు. వారిద్దరిలో ఒకరు లోనికి వెళ్ళి ఇంటి పెద్దదానిని పిలిచి ఒకరిని చలికి గడ్డకట్టేటట్లు వాకిట్లో పడవేయడం మానవత్వం కాదు అన్నారు.

ఓ... అతను ఆల్బర్టు అతని వలన నాకు చావొచ్చింది అన్నాడు. అనుష్కా అతనిని తీసి ఎక్కడయినా ప్రక్కగదిలో పెట్టండి అన్నాడు ఒక పనిమనిషితో.

**వారు అతనిని మోసుకుపోతుంటే మరి నేను బ్రతికే ఉన్నాను కదా నన్ను పాతి పెట్టడమేమిటి? అని గొణుక్కుం టున్నాడు ఆల్బర్టు.**





**పాఠకులకు, చందాదారులకు,**


**ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు**

**క్రిస్మస్ మరియు**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు!!**

**- ఎడిటర్ మరియు సిబ్బంది**

6



# బైబిలు ప్రాముఖ్యత

**(Importance of the Bible)**

**సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్**

మొదటి ప్రపంచయుద్ధములో ఇశ్రాయేలీయులు తిరిగి పాలస్తీనా దేశమునకు తిరిగి వచ్చుటకు మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో నాంధి పలికినది. ఆ దినములలో బ్రిటీష్ యుద్ధ కర్మాగారములో 'ఎసిటొన్' అను రసాయన పదార్ధం లేకపోవటం వలన యుద్ధములో బ్రిటీష్ వారికి కొంత కష్టము కలుగుచుండెను. ఆ సమయంలో డా॥ఛైమ్ వీజ్‌మాన్ అను యూదు రసాయన శాస్త్రవేత్తను బ్రిటీష్ ఆఫీసర్స్ కలిసి ఆయనను సహాయము అర్ధింపగా అందుకు తగినా విధంగా వారికి సహాయం చేశాడు. ఈలాంటి విజయమునకు సహాయపడిన డా॥వీజ్‌మాన్‌ను తగిన విధంగా సత్కరించాలని బ్రిటీష్ అధికారులు తలంచు చుండగా ఆయన తనకై ఏదీ కోరుకొనక తన యూదు ప్రజలకు, అనేక సం॥లుగా పరరాజుల క్రింద అనేక బాధలు అనుభవించిన తన ప్రజలకు ఒక మంచి నిరీక్షణ దొరుకునట్లు చేయుమని వారిని అడిగాడు. అప్పటి ఆయన ప్రార్ధన నెరవేరి 1917 నవంబరు 2వ తేదిన బాల్‌ఫోర్ డిక్లరేషన్ చేయబడి 'పాలస్తీనా' యూదుల గృహముగా మార్చబడుటకు రూపించబడినది.

అవును, 400 సం॥ల పూర్వము తండ్రియైన అబ్రాహాముకు కలిగిన పిలుపు అసమానమైనది. మోషే నాయకత్వంలో, ఐగుప్తు రాజైన ఫరో బానిసత్వం నుండి ఇశ్రాయేలీయులను విడిపింపబడుట మరియొక అద్భుతము. ఇశ్రాయేలు ప్రవక్తలు దేవుని ప్రేరణ ద్వారా వ్రాయబడిన పరిశుద్ధ గ్రంథము ఒక అద్భుతము. ఈ దినములలో తిరిగి ఇశ్రాయేలీయులు వారి స్వదేశము చేరి రాజ్యమేర్పరచు కొనుట మరియొక అద్భుతము.

ఇన్ని అద్భుతాలతో, ఇన్ని నిజాలతో, ఇన్ని ఋజువులతో నిండివున్న ఈ పరిశుద్ధ గ్రంథమునకు ముందు, పరిశుద్ధ గ్రంథములో పరిశుద్ధ గ్రంథముకంటే అతీతుడు ఆ పరిశుద్ధ గ్రంథము యొక్క దేవుడే. ఈ పరిశుద్ధ గ్రంథమంతా చెప్పేది రక్షణను గురించే. ఇంకా చెప్పాలంటే ఈ గ్రంథము లోని సమాచారం అంతా రక్షణకర్త (తండ్రియైన దేవుడు), రక్షణ మార్గము (యేసుక్రీస్తు), రక్షణ వారసులను (మానవులు) గురించే వ్రాయబడింది. మీరు గమనించే ఉంటారు – పాత నిబంధన వర్తమానం సీనాయి కొండ ప్రాముఖ్యత అయితే క్రొత్త నిబంధన కల్వరి కొండ ప్రాముఖ్యతను ప్రచురిస్తుంది. పాతనిబంధనలో ఐగుప్తు దాసత్వము నుండి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మోషే (నిర్గ 3:10 కాగా రమ్ము నిన్ను ఫరో యొద్దకు పంపెదను ఇశ్రా యేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెను..... నీవు ఈ ప్రజలను తోడుకొని వచ్చిన తర్వాత, మీరు ఈ పర్వతము మీద దేవుని సేవించెదరు) నూతన నిబంధనలో పాప దాస్యము నుండి ఇచ్చిన స్వాతంత్ర్యమును (గలతీ 5:1 ఈ స్వాతంత్ర్యం అనుగ్రహించి క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసి యున్నాడు) గురించి చదువుకుంటాం. ఇంకా గమనించారా! పాత నిబంధన 'దేవుని'తో ప్రారంభమైతే (ఆది 1:1 ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను) క్రొత్త నిబంధన క్రీస్తుతో ప్రారంభమవుతుంది (మత్తయి 1:1 అబ్రహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి). పాతనిబంధనలో ఏర్పరచబడిన వారిని గురించి, క్రొత్త నిబంధనలో ఏర్పరచబడిన సంఘమును గురించి. యుగములను, చరిత్రలను చేసిన ఆ దేవుడు యుగములకు

ముందు, యుగముల తర్వాత ఉన్నవాడునై యున్నాడు (నిర్గమ 3:14 నేను ఉన్నవాడను అనువాడనై యున్నాను).

ఈ బైబిల్ వృత్తాంతమును క్రమముగా అర్థం చేసుకోవడానికి బైబిలులోని ముఖ్య ప్రదేశములను, కాలములను గురించి చదివినట్లయితే కొంత అవగాహన వస్తుంది. మచ్చుకు కొన్ని ఉదాహరణలను ఈ క్రింద గమనించగలము.

పాతనిబంధన చరిత్ర, ఇంచుమించుగా ఏదెను తోట అరారాతు పర్వత ప్రదేశం, బాబేలు, కల్దీయుల ప్రదేశమైన ఊరు, అబ్రాహాము దినములలోని కనాను, యోసేపు కాలములోని ఐగుప్తు, సినాయి పర్వతము, ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణము, యెహోషువ కాలములోని కానాను, ఇశ్రాయేలీయులను (ఉత్తర దేశము) చెరగొనిపోయిన అస్సీరయా, యూదులను (దక్షిణ దేశము) చెరగొనిపోయిన బబులోను, యూదులు చెరనుండి తిరిగి వచ్చిన కానాను ప్రాంతములు పాత నిబంధన చరిత్రను విపులంగా వివరిస్తవి.

అలాగే ముఖ్య కాలములను పరిశీలించిన పరిశుద్ధ గ్రంథములోని చరిత్ర సారాంశము అర్థమవుతుంది.

1. **పితురుల కాలము :** ఇందులో సృష్టి, మానవుని ఆధ్యాత్మిక పతనము, మహా ప్రళయము, జనులు చెదరిపోవుట, రాజ్యాల అవతరణ, బహు భాషల విస్తరణ, అబ్రహాము పిలుపు, యాకోబు సంతతి ఐగుప్తుకు వలస వచ్చుట.

2. **నాయకుల కాలము :** ఐగుప్తులో మోషే నాయకత్వము మొదలు ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణం, పాలు తేనెలు ప్రవహించు కానాను ప్రవేశం, న్యాయాధిపతుల నాయకత్వం.

3. **రాజుల కాలము :** సౌలు మొట్టమొదటి రాజుగా అభిషేకించబడిన నాటనుండి వారు చెరలోనికి కొనిపోబడే వరకు ఉన్న కాలము. ఇందులో దావీదు కాలమునాటి ఐక్యరాజ్యము సొలొమోను తర్వాత ఇశ్రాయేలు, యూదాలుగా విభజింపబడిన ఉత్తర రాజ్యము, దక్షిణ రాజ్యము ఆయా రాజులు రెండు దేశాలను పరిపాలించడం, వారి కాలములో ప్రవక్తల పరిచర్య.

4. **పరరాజుల పరిపాలనా కాలం :** అస్సీరీయులు ఇశ్రాయేలీయులను, యూదావారు బబులోను రాజ్యములకు చెరగొని పోబడినది మొదలు క్రీస్తు వరకు ఉన్న కాలము. ఇక్కడ మనకు ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు మరియు ప్రవక్తలైన దానియేలు, యెహెజ్కేలు కనిపిస్తారు.

5. **యేసుక్రీస్తువారి కాలము :** మొదటి నాలుగు సువార్తలలో విపులంగా వ్రాయబడింది.

6. **సంఘ కాలము :** క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా యెరూషలేములో ప్రారంభమైన సంఘం, యూదయ, సమరయ దేశము లలోనేగాక భూదిగంతముల లోను, అపోస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయముగా వృద్ధి పొందుచున్న ఈ కాలము.


**ఇండియా ఎవాంజలిస్టిక్ అండ్ రిలీఫ్ ఫెలోషిప్ వారిచే**

# ప్రత్యేక బైబిల్ క్లాసులు

**తేదిలు 2017 జనవరి 9,10,11**

**సంఘకాపరులు, సువార్తికులకు ఆహ్వానము**

ఉచిత భోజన వసతి, స్టయిఫండ్, రాను పోను చార్జీలు ఇవ్వబడును.
రిజిస్టర్ చేసుకోడానికి **<SBC-2017>** అని మీ పేరు, అడ్రసు,
ఫోన్ నంబరు మాకు **9440217726** నంబరుకి **SMS** పంపండి

**హాజరైన ప్రతిఒక్కరికీ ప్రత్యేక బహుమతి కలదు.**

# క్రిస్మస్ - యేసు ఎక్కడ?

ప్రభువునందు ప్రియ పరిశుద్ధత పాఠకులకు క్రిస్మస్ శుభాభివందనములు.

2015 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు అయిపోయిన తరువాత మరలా ఎప్పుడో సంవత్సరానికి కదా ఈ ప్రపంచ పండుగ అని అనుకున్నాము. క్రిస్మస్ పండుగ ఫాస్ట్‌గా వచ్చేసింది. సంవత్సరకాలం ఇట్టే గడిచిపోయింది. వచ్చేసింది... క్రిస్మస్... యేసు జన్మదిన పండుగ... వచ్చేసింది...

ప్రపంచమంతా యేసుప్రభువా నీ జన్మదిన పండుగ ఎంతో సంబరంగా చేసికొని ఆనందిస్తున్నాము అని తమ కార్యముల ద్వారా అనగా, స్టార్స్, చర్చస్ అలంకరణ, ఇండ్లకు రంగులు వేయటం, ఖరీదైన వస్త్రాలు, మంచి భోజనాలు, బంగారు నగల అలంకరణ, క్రొత్త వస్తువులు కొనుక్కోవడం వంటి లోకసంబంధమైన కార్యక్రమాల ద్వారా తెలియ జేస్తుంటాము.



అయితే ప్రాముఖ్యమైన విషయం ఏంటంటే ఈ పండుగ యేసు జన్మించిన పండుగ కనుక యేసును సంతోషపరచాలి. కానీ ఆ సంగతి ఎంతమంది గ్రహిస్తున్నారు? ఎవరి జన్మదిన వేడుకలో వారినే సంతోషపరచాలి, వారికి మంచి వస్తువులు కానుకలు, ఆభరణాలు ఇచ్చి సంతోష పరచాలి. మరి క్రైస్తవులు. మరి క్రైస్తవులు ఏంటి? యేసు జన్మదినమున ఆయనను సంతోషపరచకుండా వాళ్ళని వాళ్ళే సంతోషపరచుకుంటారు. సంతోషిస్తే పరవాలేదు కానీ, జన్మదిన కారకుడైన యేసుని బహుగా దుఃఖపరచి వాళ్ళే సంతోషిస్తున్నారు. ఇది ఎంత అన్యాయం. "అన్యాయస్తులు దేవుని రాజ్యంలో ప్రవేశింపనేరరు". ఈ పండుగ మనము అన్యాయం జరిగిస్తే పై మాట గుర్తుంచుకోండి.

అసలు మనం మనలని ఎల్లప్పుడు సంతోషింప చేసి కొంటాము కదా, ఈ ఒక్కరోజైనా యేసుని సంతోషపరచే విధంగా పండుగ చేసుకుంటే యేసు ఎంత ఆనందిస్తాడు. క్రిస్మస్ సందర్భంగా యేసుకి నూతన వస్త్రాలు, మంచి భోజనం, కానుకలు, ఆపదలో, ఇబ్బందులలో, అవమానములలో ఉన్నవారిని దర్శించి వారిని ఓదార్చి తగిన సహాయం చేయటం (నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించుట), బీదలకి, దిక్కులేని వారికి మంచి వస్త్రాలు, భోజనాలు ఇస్తే యేసుకే ఇచ్చినట్లు కదా. అదే దేవుడు కోరేది (యాకోబు 1:2). అలా చేస్తే దేవుడు ఎంత సంతోషిస్తాడో కదా! ఆయన సంతోషిస్తే మనకు ఎన్ని దీవెనలో. అయితే మనం యేసు జన్మదిన సందర్భంగా అధిక పాపములు చేసి ఆయనను రోజూ కంటే ఎక్కువగా దుఃఖపరుస్తున్నాము.

క్రిస్మస్ సందర్భంగా మనం దేవుని దుఃఖపరచే విషయాలు :

1. యేసుకి (పేదలకి) ఇవ్వవలసిన క్రొత్త వస్త్రాలు మనమే వేసుకుంటాము. కొంతమంది దయగలవారు పేదలకు చినిగినవి, పాతవి, పనికిరానివి పేదలకు (యేసుకి) ఇచ్చి, తాము ఖరీదైన వస్త్రాలతో అలంకరించుకుంటారు.

2. మంచి భోజనం మనకు. ఎంగిలి భోజనం అనగా మనం తినగా మిగిలిన భోజనం పేదలకి (యేసుకి).

3. త్రాగుడు, జూదము, వ్యభిచార సంబంధమైన క్రియలు ఆ రోజే ఎక్కువగా చేసి విరోధి అయిన సాతానుని సంతోషపరచి యేసుని బహుగా దుఃఖపరుస్తాము.

4. క్రిస్మస్ సందర్భంగా మంచి మంచి ఖరీదైన నగలు, వస్తు వాహనాలు ఇంటిలోనికి తెచ్చుకుంటాము కానీ యేసుని బయటనే నిలబెడతాము.

5. అసలు వెలుగైన క్రీస్తుని కాకుండా గాలికొడితే ఆరిపోయే క్యాండిల్స్‌తో సంబరపడతుంటాము (యోహాను 1).

6. క్రిస్మస్ రోజు దేవదూతలు పరలోకంలో గానం చేసి దేవుని మహిమపరచారు. ఆ సందర్భంగా మన ఇళ్ళలో చీకటి శక్తులు నాట్యం చేస్తున్నాయేమో ఆలోచించండి.

7. జన్మదిన కారకుడైన యేసు లేకుండానే క్రిస్మస్ వేడుకా? క్రీస్తులేని క్రిస్మస్ ఎంత విడ్డూరం! ఎంత అన్యాయం!

దయచేసి విజ్ఞులైన మీరందరూ ఆలోచించండి. ఈ క్రిస్మస్ అయినా క్రీస్తును సంతోషపరచే విధంగా జరుపుకుందాము. హృదయాలలో నివసించే యేసు హస్తకృత్యములలో నివసింపడు. మనం ఆలయాలని ఎంతో అలంకరించుకుంటాము కానీ, యేసు నివసించేది హృదయాలలో కనుక, మన హృదయాలను పవిత్ర పరచుకుందాము. యేసు నివసించునట్లుగా మన హృదయాలను అపవిత్రపరచే వాటిని (మార్కు 7:21) తొలగించుకొని యేసు మనలో జీవించునట్లు మన హృదయాలని పవిత్రపరచుకొని (నిర్గమ. 25:8) యేసుని సంతోషపరచి దీవెనలు పొందుదాము. యేసుని కలిగి యేసుతో క్రిస్మస్ పండుగ చేసికుందాము.

## స్త్రీల విభాగము

# యేసు తల్లి మరియ



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

ప్రపంచములో అనేకమంది స్త్రీలు మరియమ్మ అని పేరు పెట్టుకుంటారు. కారణము యేసు తల్లియైన మరియమ్మే కేంద్ర బిందువు. ఈమె ఘనురాలైన స్త్రీగా ప్రపంచ వ్యాప్తంగా కొనియాడబడింది. లోకరక్షకుడు ఈ లోకంలో జన్మించుటకు దేవుడు ఆమెను ఒక సాధనంగా వాడుకున్నాడు. మరియమ్మను దేవుడు ఎన్నుకొనుటకు ఆమెలో ఉన్న శ్రేష్టమైన సద్గుణములను వాక్యములో నుండి తెలుసుకుందాము.

**దీనురాలు :** "నా ప్రాణము ప్రభువును ఘనపరచుచున్నది. ఆయన తన దీనురాలి దీన స్థితిని కటాక్షించెను" లూకా 1:46. దేవుడు మరియను ఎన్నుకొనుటకు మొదటి కారణం ఆమెలోని దీనత్వం. ఆమె మాటలలో దీనత్వం, ఆమె సమస్త నడవడికలో దీనత్వము. హృదయములను పరిశోధించు దేవుడు మరియలోని దీనత్వమును గమనించి ఆమెను ఎన్నుకున్నాడు. "ఆయన దీనులను ఉన్నత స్థలములలో ఉంచును" యోబు 5:11. దేవుడు మనలను వాడుకొని మన ద్వారా గొప్పకార్యాలు చేయించాలంటే మొదట మనలో దీనమనస్సు ఉండాలి. మరియమ్మ లోకరక్షకునికి తల్లి కాబోతున్నానని ఎరిగియు తన దీనస్థితిని గుర్తుంచుకున్నది. అందువలన ప్రభువు ఆమెను జ్ఞాపకముంచు కొనెను.

**పరిశుద్ధురాలు :** దేవుడు మరియను ఎన్నుకొనుటకు రెండవ కారణము ఆమెలోని పరిశుద్ధ జీవితం. మరియ కన్యక. ఆమె పురుషుని ఎరుగనిది. ఆమె తన కన్యాత్వమును కాపాడుకొనినది. మరియ పరిశుద్ధత కలిగి జీవించుటకు తన్ను తాను దేవునికి సమర్పించుకొనినది. అందువలన దేవుడు ఆమె గర్భవాసములో నుండి ఈ లోకానికి రావడానికి ఇష్టపడ్డాడు.

**విధేయురాలు :** "ఇదిగో ప్రభువు దాసురాలను. నీ మాట చొప్పున నాకు జరుగును గాక! అనెను" లూకా 1:36. దేవుని దూత నీవు గర్భము ధరింతువని చెప్పినప్పుడు, అయ్యో, నేను కన్యకను నేనీ నిందను భరించలేనని ఎదురు తిరుగక దేవుని చిత్తమునకు అప్పగించుకొని విధేయత చూపెను. కన్య మరియ జీవించిన దినములలో ధర్మశాస్త్ర ప్రకారము అవివాహిత గర్భము ధరించినచో ఆమెను రాళ్ళతో కొట్టి చంపుతారు. కన్య మరియ కూడా అవివాహిత. అంతటి సంక్లిష్ట పరిస్థితులలో ఉండి కూడా "నీ చిత్తము చొప్పున జరుగును గాక" అని విధేయత చూపింది. ఘనతకు ముందు వినయముండును. సామెతలు 18:12.

**ప్రార్థనాపరురాలు:** ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి "దయాప్రాప్తురాలా! నీకు శుభము. ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. లూకా 1:28. ఆమె ఒంటరిగా ప్రార్థిస్తున్నప్పుడు దేవుని దూత కనిపించి దేవుని తలంపులను బయలుపరచెను. మనము దైవ సన్నిధిలో కనిపెట్టినప్పుడు ప్రభువు తన ఉద్దేశ్యాలు, తలంపులు ఆయన చిత్తాన్ని బయలుపరుస్తాడు. గబ్రియేలు దూత మరియ దగ్గరకు వెళ్ళి "దేవుని వలన నీవు కృప పొందితివి" లూకా 1:30 అని చెప్పాడు. దేవదూతలను మనం ఎప్పుడు కలుసుకుంటాం? దేవుని సన్నిధిలో మనం ఎక్కువ సమయం గడిపినప్పుడు మాత్రమే వారిని కలుసుకుంటాం. దేవుని చిత్తము దేవుని ఆలోచనలు బయలుపరచబడాలంటే ఎక్కువ సమయం దేవుని సన్నిధిలో గడపాలి. మరియమ్మ దేవుని సన్నిధిలో గంటలు తరబడి గడుపుచు దేవదూతలతో సంభాషించి ఉండవచ్చును. మరియమ్మ జీవితం అందరికీ విశేషించి మహిళామణులకు ఆదర్శంగా ఉండాలి. అప్పుడు మన కుటుంబాలు మన జీవితాలు ఆశీర్వాదకరంగా ఉంటాయి. మరియమ్మవలె దీనులమై, పరిశుద్ధులమై, విధేయులమై, ప్రార్థనాపరులమై ప్రభువుని వెంబడించి ప్రభువుకు ప్రియ బిడ్డలముగా జీవించి ఆయన పరమ రాజ్యమును పొందుకొనుమని ప్రేమతో మనవి చేయుచున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక!

సాక్ష్యము

# దయాప్రాప్తురాలా నీకు శుభము



శ్రీమతి మాధురి మరియన్

ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి "దయాప్రాప్తురాలా నీకు శుభము" ప్రభువు నీకు తోడై యున్నాడని చెప్పెను. లూకా 1:28

ఈ వాక్యం చదువుచున్నప్పుడెల్లా ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవలసిన విషయం ఏమనగా నేను దేవుని దయకు ప్రాప్తురాలుగా లేదా పాత్రుడుగా వుంటున్నానా అని మనలను మనం పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దినములలో ఇశ్రాయేలు ప్రతి కన్యక కూడా కొండలలోనికి వెళ్ళి ఏకాంతముగా ప్రార్థించేవారు. ఎలాగనగా ప్రవచనములో చెప్పినట్లు "అలకించుడి కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టబడును" యెషయా 7:14. ఈ విధముగా యేసుక్రీస్తు అను యేసయ్యను గూర్చిన ప్రవచనములు నెరవేరునట్లు ప్రతి కన్యక కూడా యేసయ్య తన గర్భములో పుట్టాలని ప్రార్థనలతో దేవుని కొరకు కనిపెట్టు కొని పరిశుద్ధమైన జీవితమును జీవించుచు ఎదురుచూచుచున్న దినములు.

సంఖ్యా.24:17లో బిలాము ఇశ్రాయేలీయుల 12 గోత్రముల వారు అరణ్యములో తమ తమ గోత్రముల చొప్పున దిగియుండగా దేవుని ఆత్మ బిలాము మీదికి రాగా ఆయన పలికిన మాటలు – "ఆయనను చూచుచున్నాను గాని ప్రస్తుతమున్నట్లు కాదు, ఆయనను చూచుచున్నాను గాని సమీపమునసున్నట్టు కాదు నక్షత్రము యాకోబులో ఉదయించును రాజదండము ఇశ్రాయేలులో నుండి లేచును". ఆయన చూచుచున్నవాడు. అభిషిక్తుడైన యేసుక్రీస్తు. దేవునికి స్తోత్రము కలుగును గాక. మీకా 5:2లో చెప్పబడిన ప్రవచనము బేత్లెహేము ఎఫ్రాతా, యూదా కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవు వాడు నీలో నుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను". యూదా కుటుంబము స్వల్పమైనప్పటికీ స్వల్ప గ్రామమైనప్పటికీ దేవుని దయ దావీదు వంశస్థుడైన యోసేపునకు ప్రదానము చేయబడిన కన్యకయైన మరియ మీదకు వచ్చినది. ఎంతటి ధన్యత, ఎంతటి భాగ్యము. కొంతమంది ప్రవక్తలు పాతనిబంధన గ్రంథములో యేసుక్రీస్తు జననమును గూర్చి ప్రవచించారు. దానిని నమ్మిన ఇశ్రాయేలు స్త్రీలు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తూ సంవత్సరాల పాటు ఎదురు చూశారు. భక్తితో, నిష్ఠతో ప్రార్థించారు. ఎలా ప్రార్థించేవారో ఒకసారి బైబిల్లోని మాటలు పరిశీలిద్దాము. యెఫ్తా కుమార్తె "నా తండ్రీ, యెహోవాకు మాట యిచ్చి యుంటివా? నీ నోటి నుండి బయలుదేరిన మాట చొప్పున నాకు చేయుము... మరియు నా కొరకు చేయవలసినదేమనగా రెండు నెలల వరకు నన్ను విడువుము నేనును నా చెలికత్తెలును పోయి కొండల మీద ఉండి నా కన్యాత్వమును గూర్చి ప్రలాపించెదనని తండ్రితో చెప్పగా .... ఆమె తన చెలికత్తెలతో కూడా పోయి కొండల మీద తన కన్యాత్వమును గూర్చి ప్రలాపించెను.

2015 అక్టోబరు మాసములో నేను, నా భర్త పాస్టర్ మరియన్‌గారు యెరూషలేము, ఇశ్రాయేలు అను దేవుని పరిశుద్ధ పట్టణములను చూచు భాగ్యమును ఇచ్చాడు. యెరూషలేములో ఎక్కడ చూచినా కొండలు, పర్వతములే. ప్రక్కనే నదులు ప్రవహిస్తూ ఉంటాయి. ఎంత అందమైనవో నా దేవుని ప్రియ పట్టణములు. ఆయన కోరుకొనిన ప్రదేశములన్నీ ఎంతో సుందరముగా ఉన్నాయి. ఆ పట్టణములో ఆ పట్టణములో తిరుగుతున్నప్పుడు 'ఈ పట్టణము దేవుని ప్రేమకు పాత్రురాలయ్యింది, దేవుని దయపొందిన దేశము అనిపించి నా ఒళ్ళు పులకరించిపోయింది. ప్రపంచపు నడిబొడ్డున వున్న పట్టణము యేసుక్రీస్తు పుట్టిన తర్వాత పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. యేసయ్య వున్న స్థలములో మేము కూడా ఉండటం మాకు ఎంతో ధన్యత. మరియను చూచినట్లయితే దయాప్రాప్తురాలా నీకు శుభము అని దూత అన్న మాట భయపడకుము నీవు దేవుని వలన కృప పొందితివి. మరియ కూడా కొండలలోనికి ఎత్తైన పర్వతముల మీదకు వెళ్ళి అందరు కన్యకలతో కలసి ఆమె కూడా ప్రార్థించియున్నదేమో. ఆమె గర్భము యేసుని మోయుటకు అన్ని విధాలా యోగ్యముగా ఉన్నది. ప్రత్యేకించబడినదిగా ఉన్నది. ఎవడు దీనుడై నలిగిన హృదయము గలవాడై నా మాట విని

వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను అని దేవుడు యెషయా 66:2 చెప్పిన ప్రకారము మరియలో దేవుడు కోరుకొనే మనసు వుంది కాబట్టి ఎందరో కన్యకలు వున్నప్పటికి దేవుని కృపను మరియ మాత్రమే పొందుకొన గలిగింది.


మన జీవితంలో కూడా దేవుని కృపను పొందాలంటే ఆయన దృష్టికి ఇష్టులముగా జీవించాలి. యధార్థవంతులను బలపరచుటకై ఆయన కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది. మరి మనలో యధార్థత వుంటే తప్పకుండా ఆయన మనలను ఆశీర్వదిస్తాడు. "ఆయన నేల నుండి దరిద్రులను లేవనెత్తువాడు. పెంటకుప్ప మీద నుండి బీదలను పైకెత్తువాడు" కీర్తన. 113:8. అట్టివారిని ప్రధానుతో తన ప్రజల ప్రధానులతో వారిని కూర్చుండబెడతాడు. అటువంటి దీనహృదయము మనము కలిగియుందాము. నీవు ఎక్కువ సమయం దేవునితో గడిపినట్లయితే నీకు అదే దీనత్వం కలుగుతుంది. దేవుని దయ మన మీద కూడా వుంటుంది. దేవుని దయ పొందుకోవడం ఎంతో అవసరము. ఎస్తేరు 5:2లో చూచినట్లయితే "రాణియైన ఎస్తేరు ఆవరణములో నిలువబడి యుండుట రాజు చూడగా ఆమెయందు అతనికి దయపుట్టెను. రాజు బంగారపు దండమును ఎస్తేరు తట్టు చాపగా, రాజు రాణియైన ఎస్తేరూ నీకేమి కావలయును? నీ మనవి ఏమిటి? రాజ్యములో సగము మట్టుకు నీకు అనుగ్ర హించెదనని ఆమెతో చెప్పగా...". రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా అని అంటారు. కాని రాజు దయ పొందితే రాజ్యాన్ని రాసి ఇస్తాడు అని ఎస్తేరు రుజువు చేసింది. కేవలం దయ పొందటం ద్వారా రాజ్యంలో సగము మట్టుకు నీకు ఇస్తాను అని రాజు మాట ఇచ్చేలా చేసింది. మరి ఈ లోకంలో మనుష్యులే అంత చేస్తుంటే ఇంక దేవుడు, లోకరక్షకుని తన గర్భములో మోసే భాగ్యాన్ని మరియ పొందుకున్నది. హల్లెలూయ.

ప్రియమైన సహోదరీ, సహోదరుడా 2004లో మార్చి 24వ తేదిన నా దేవుడు నాకు ప్రత్యక్షమై నా ఇచ్చిన వాగ్దానం రాణియైన ఎస్తేరు నీకు ఏమి కావలెను అని వాక్యం ద్వారా నాతో మాట్లాడాడు. ఆ రోజు నుండి ఆయన దయకు పాత్రురాలిగా జీవిస్తున్నాను. అతి స్వల్పమైన నా జీవితంలో దేవుడు ఎన్నో మేలులు దయచేశాడు, ప్రార్థనలకు జవాబులు ఇస్తున్నాడు. బలహీనమైన నన్ను ఒక బలమైన పాత్రగా వాడుకొనుచున్నాడు. శక్తిలేని నాతో ఎన్నో ప్రయాణాలు చేయిస్తూ ఆయన పాటలతో, సాక్ష్యములతో, వాక్యములతో అనేకులను బలపరచే ధన్యత మాకు దయచేశాడు. అక్టోబరు మాసములో నేను 6% రక్తముతో ఎంతో నీరసించిపోయాను కలదలేని పరిస్థితిలో వున్న నేను ఎక్కడికి ప్రయాణం చేయలేను అనుకున్నాను. అయితే అక్టోబర్ 23న నేను, నా భర్త ఇంగ్లాండ్ దేశానికి మిషన్ ట్రిప్‌లో వెళ్ళడానికి అవకాశం ఇచ్చారు. బలహీనమైన నన్ను బలమైన పాత్రగా వాడుకున్నాడు దేవుడు. భయంకరమైన చలిలో ఏ జబ్బులు రాకుండా ప్రయాణం చేయగలిగే శక్తి దేవుడు నాకు ఇచ్చాడు. మా కొరకు ప్రత్యేకమైన దూతలను ఏర్పరచారు. వారు మాకు మంచి ఆతిథ్యాన్ని అందించారు. వారి ద్వారా దేవుని పరిచర్య చేయగలిగే కృప దేవుడు మాకు అనుగ్రహించాడు. సమస్త మహిమ ఘనత ఆయనకే కలుగును గాక!

అంతేకాదు, ఒక సంతోషకరమైన విషయం ఏంటంటే, ఎన్నో దినాలుగా ప్రార్థించి కనిపెట్టిన విధముగా "అద్భుతాలు చేయు దేవుడు" అను హోలీ మెలోడీస్ 10వ పరిశుద్ధ గీతములు సి.డి.ని విడుదల చేయడం జరిగింది. అనుభవాలతో రాసిన పాటలతో ప్రత్యేకంగా వున్నాయి. ఇదంతా కూడా దేవుని దయ వల్లనే పొందుకున్నాను. కాబట్టే ఇవన్నీ సాధ్యములైనాయి. మరి క్రిస్మస్‌లో మీరు కూడా దేవుని దయకు పాత్రులు కావాలని ఆశిస్తున్నాను. దేవున్ని సంతోషపరచే క్రిస్మస్ చేయండి.

ప్రియమైన పరిశుద్ధత పాఠకులం దరికి మా కుటుంబము తరుపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను. మీరు మీ కుటుంబములు మీ సంఘములు దేవుని కృపకు పాత్రులు కావాలని, ఆయన మెండైన దీవెనలు మీ కుటుంబములలో సమృద్ధిగా కురుయును గాక! ఆమెన్!!





# క్రిస్మస్ పండుగ కాదు మహా పండుగ

బ్రదర్ కె.సామ్రాట్

క్రిస్మస్ ఆకస్మిక సంభవంకాదు. క్రిస్మస్ దేవుని అనాది సంకల్పం. కొందరు మత శాఖలవారు క్రిస్మస్‌ను అర్థం చేసికొనే దానికి బదులుగా అపార్థం చేసుకోవటం విచార కరం. యేసుక్రీస్తు జన్మద్వారా మానవలోకంలోని కలవరం కళ్యాణంగా మారింది. క్రిస్మస్ అంటే దేవుడు, మానవుడు అయిన రోజు, దేవుడు నిత్యత్వం నుండి కాలంలోనికి అడుగిడిన మంచిరోజు. దేవుని చిత్తం సిద్ధించినరోజు. రక్షణ ప్రణాళిక రూపుదిద్దుకొన్న మంచిరోజు.

### క్రిస్మస్ పండుగ కాదు మహాపండుగ

చాలామంది క్రిస్మస్‌ను కేవలం పండుగగా భావిస్తారు. క్రిస్మస్ పండుగ మాత్రమే కాదు మహాపండుగ. ఎందుకు ఇది మహాపండుగ అంటే? మహాదేవుడైన యేసుక్రీస్తు ప్రభువు ఆవిర్భవించిన శుభదినం గనుక. యేసుక్రీస్తు కేవలం దేవుడు మాత్రమే కాదు ఆయన మహాదేవుడు. "మహాదేవుడును మన రక్షకుడైన యేసుక్రీస్తు" అని బైబిల్ గ్రంథం సెలవిస్తుంది. (తీతు 2:13) ఆ మహాదేవుని జననదినం మహాపండుగ కాకపోతే మరేమవుతోంది? ఇది ఎందుకు మహాపండుగగా పరిగణించబడిందో మరో ముఖ్యమైన విషయం కూడా మనం ప్రస్తావించుకోవాలి. ప్రపంచ జనాభాలో క్రిస్టియన్లు అధిక సంఖ్యాకులు. ఈ అధిక సంఖ్యాకులైన క్రైస్తవులు భక్తి భావాలతో జరిగించుకొనే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండుగ. భారతదేశములో పెద్దపండుగ ఏదో మనకు తెలుసు. క్రిస్మస్ భారతదేశంలో మాత్రమే కాకా యావత్ ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ. పైకారణాలనుబట్టి క్రీస్తు జయంతి అనబడు క్రిస్మస్ పండుగ కేవలం పండుగ మాత్రమే కాదు మహాపండుగ అని మనం గ్రహించాలి. కీ॥శే॥ అబ్రహాం లింకన్ జన్మ దినోత్సవాన్ని అమెరకా దేశస్తులు మాత్రమే జరిగించు కొంటారు. మహాత్మాగంధి జన్మదినోత్సవాన్ని భారతీయులు మాత్రమే జరిగించుకొంటారు. కాని క్రీస్తు జయంతి ఒక్క దేశానికో ఒక్క ప్రాంతానికో సంబంధించినది కాక, యావత్ ప్రపంచానికి సంబంధించిన పండుగ క్రిస్మస్ పండుగ. మానవుడు చంద్రమండలముపై అడుగుపెట్టడం కంటే దేవాదిదేవుడు సృష్టికర్త భూమండలంపై అడుగుపెట్టడం గొప్ప విశేషం. నేలకోరిన నింగినేస్తం యేసుక్రీస్తు.

### క్రిస్మస్ ఆనందంకాదు - మహానందం


"వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి సాగిలపడి, ఆయనను పూజించి తమ పెట్టెలువిప్పి బంగారమును, సాంబ్రాణిని, బోళమును, కానుకలుగా ఆయనకు సమర్పించిరి." (మత్తయి 2:10-11) తూర్పు దేశపు జ్ఞానులు యేసు బాలుని చూచి అత్యానందభరితు లయ్యారు. ఆనందమును మించింది అత్యానందం ఆసక్తిని మించింది అత్యాసక్తి. తూర్పుదేశపు జ్ఞానులు యేసును చూచిన తరువాత వారి ఆనందానికి అవధులు లేవు.

మనం కూడ యేసునుబట్టి అత్యానంద భరితులం కావాలి. మనం క్రీస్తునందే ఆనందించాలి. క్రీస్తునందు విశ్వాసముంచినవారు ఆయననుబట్టి ఆనందించగలరు. అందుకే అపొస్తలుడైన పౌలు క్రీస్తునందు ఆనందించండి. అని మరీ మరీ ఉద్బోధించాడు. సంతోషం ఆనందం జంట పదాలు. ఇవి రెండు ఒక్కటికాదు. వీటికి వేరువేరు భావాలు న్నాయి. సంతోషం మన జీవితాలలో జరిగే సంభావాల మీద ఆధారపడి ఉంటుంది. సంతోషం కొంత కాలం ఉంటుంది. కాని ఆనందం పరలోక సంబంధమైనది. ఇది మానవహృదయంలో శాశ్వతకాలం ఉంటుంది. ఆనందం వ్యక్తిగతమైనది. సంతోషం పదిమందితో కలసి జరిగించు కొనేది. యేసు జన్మనుబట్టి అందరం కలిసి సంతోషిస్తాం. యేసు నా కొరకు జన్మించాడని నా హృదయంలో నేను ఆనందిస్తాను. ఆనందం వైయక్తికం.

# గొఱ్ఱెల కాపరులు

యేసు జన్మించుటకు ఏడు శతాబ్దాలకు ముందే ప్రవక్తయైన మీకా– ఆయన బేత్లెహేములో జన్మిస్తాడని ప్రవచించాడు. నజరేతు వారైన మరియమ్మ, యోసేపులు ప్రధానం చేయబడిన తర్వాత వారు నజరేతులో కాపురమున్నట్లయితే ఈ ప్రవచనము ఎలా నెరవేరుతుంది?

రోమా పట్టణంలో వున్న అగస్టస్ సీజర్ చక్రవర్తి తన సామ్రాజ్యమంతటిలో జనాభా లెక్క సేకరించవలసినదని ఆదేశించాడు. కాని జనాభా లెక్కకు యూదులు వ్యతిరేకులై నందువలన, యూదయలో జనాభా లెక్కలు సేకరించటానికి సంకోచించారు. నాటి ప్రపంచమంతటను ఈ పని జరిగింది. యోసేపు దేవదూత దూత ద్వారా కలలో చెప్పబడిన ప్రకారము మరియమ్మను తన ఇంట చేర్చుకున్నాడు.



జనాభా లెక్క పురుషులకేగాని స్త్రీలకు కాదు. కనుక యోసేపు ఒక్కడే యూదయ లోని బేత్లెహేమునకు వెళ్ళి జనసంఖ్యలో పాల్గొని నజరేతు రావచ్చును. కాని మరియ మీద నజరేతులో రేగిన దుమారం, నిందను భరించలేక ఇక ఎన్నటికిని నజరేతు రాకుండా బేత్లెహేములోనే కాపురముండవలెనని జనాభా లెక్కలో పాల్గొనుటకు మరియతో కలసి బేత్లె హేము వచ్చి సత్రంలో నివాసం చేశాడు. వారు బేత్లె హేములో ఉన్నప్పుడు ఆమె ప్రసవ దినములు నిండినవి. ఆమె ప్రసవించటానికి సత్రంలో స్థలం లేనందున పశులపాక శుభ్రం చేస్తే, మరియ పశులపాకలో పురుడు పోసికొన్నది.

బేత్లెహేము గ్రామం యెరూషలేముకు ఆరు మైళ్ళ దూరంలో దక్షిణంగా ఉన్నది. యెరూషలేము దేవాలయంలో ఉదయ సాయంకాల బలి అర్పణ కార్యక్రమము కొరకైతేనేమి, దేవాల యములో ప్రతినిత్యం అర్పించబడు అనేక రకాలైన బలులకు కావలసిన పశువులు, గొఱ్ఱెలు, మేకలు మాజీ ప్రధాన యాజ కుడు, నాటి ప్రధానయాజకుడైన కయప మామ అయిన అన్నా ద్వారా నడిపించబడుచున్న 'అన్నాబజారు'లని పిలువబడు గొఱ్ఱెల వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా నడిపించ బడుతుంది.

దేవాలయమునకు సంబంధించిన పశువులను బేత్లెహేము, యెరూషలేమునకు మధ్యనున్న పొలములలో యౌవనులైన యాజకులు లేక వేదాంత విద్యార్థులు ఈ పశువులను రాత్రి జామున పొలములో కాపు కాసేవారు. ఈ పశువుల మందలు ఎన్ని ఉన్నాయో మనకు తెలియదు కానీ, ఒక గుంపు వారి యొద్దకు మాత్రము ప్రభువు దూత పంపబడినాడు. అంతేకాదు మహిమ వారి చుట్టూ ప్రకాశించింది. ప్రభువు మహిమ వారి యొద్దకు వచ్చిందంటే అది చిన్న విషయం కాదు. ఈ పశువుల కాపరులు మనము చెప్పుకుంటున్నట్లు వెఱ్ఱివారు కారు. విద్యాహీనులు కారు. అటువంటి వారి యొద్ద ప్రభువు మహిమ ప్రకాశించదు.


ప్రభువు మహిమ, షకినా మేఘము, మోషే ప్రత్యక్షపు గుడారము పని పూర్తి చేసిన తర్వాత ఈ మహిమ ప్రత్యక్షపు గుడారమును కమ్మగా యెహోవా తేజస్సు మందిరమును నిండెను. ఆ మేఘము మందిరము మీద నిలుచుట చేత మందిరము యెహోవా తేజస్సుతో నిండెను గనుక మోషే ప్రత్య క్షపు గుడారములోనికి వెళ్ళలేదు, వెళ్ళలే కుండెను. తరువాత సొలొమోను దేవా లయం కట్టుట పుర్తిచేసి ప్రతిష్ఠించిన తర్వాత ఒక మేఘం యెహోవా మందిరం నిండానిండెను. యెహోవా తేజస్సుతో దేవుని మందిరం నిండుకొనగా సేవ చేయుటకు యాజకులు ఆ మేఘమున్న చోట నిలువలేకపోయిరి.


ఇప్పుడు ఈ పశువుల కాపరులు యధార్థముగా మెస్సయ్య కొరకు ఎదురు చూచుచున్న యాజక విద్యార్థులు. లూకా 2:8–20 వరకు చదివినట్లయితే "కొందరు గొఱ్ఱెల కాపరులు పొలములో రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా" ఇక్కడ గొఱ్ఱెల కాపరులు రాత్రివేళ ఏ గొఱ్ఱెల మందను కాయు చున్నారు? గొఱ్ఱెలను పాపపరిహార్థబలిగా ఇచ్చేవారు. బలికి అర్పించిన గొఱ్ఱెలను యెరూషలేము, బేత్లెహేము చుట్టుప్రక్కల నుండి తెచ్చిన గొఱ్ఱెలను బేత్లెహేమునందు మేపబడి వాటిని దేవాలయంలో బలి అర్పించాలి. బలి ఇవ్వడానికి సిద్ధమవుతున్న గొఱ్ఱెలను మేపు గొఱ్ఱెల కాపరుల యొద్దకు దేవుని దూత వచ్చి బలి అర్పణగా గొఱ్ఱెలకు బదులుగా దేవుని కుమారుడు

మెస్సయ్య పుట్టియున్నాడను సువార్తను తెలియజేసెను. ప్రభువు దూత వారి యొద్దకు వచ్చి నిలిచి "ఇదిగో ప్రజలందరికి కలుగ బోవు మహా సంతోషకరమైన సువార్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు" అని చెప్పి వారికి ఒక ఆనవాలు ఇచ్చినట్లు చూస్తాము. ఒక శిశువు పొత్తి గుడ్డలతో చుట్టబడి యొక తొట్టిలో పండుకొని యుండుట మీరు చూచెదరు అను ఆనవాలు వారికి ఇచ్చెను. ఈ చిన్న ఆనవాలు పట్టుకొని బేత్లెహేములో ఆ శిశువును వెదకుట చాలా కష్టము. అయితే ఆ గొఱ్ఱెల కాపరులు ప్రభువు దూత మాటలయందు విశ్వాసముంచి, మనము బేత్లెహేము వరకు వెళ్ళుదము రండని యొకనితోనొకడు చెప్పుకొని త్వరగా వెళ్ళి మరియను, యోసేపును, తొట్టిలో పండుకొనియున్న శిశువును చూచిరి. తర్వాత ఈ శిశువును గూర్చి తమతో చెప్పబడిన మాటలు, వారికి దూత ద్వారా చెప్పబడిన మాటలు "నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు" అను సువార్తను ప్రచురము చేసిరి. ప్రభువు దూత ద్వారా తమకు చెప్పబడిన మాటను గొఱ్ఱెల కాపరులు ప్రచురము చేసిరి.

భూమిపై యేసయ్య జననమును గూర్చిన వార్త ప్రచురము చేసిన వారు గొఱ్ఱెల కాపరులు. దేవుడు తన కుమారుని జననమును గూర్చిన వార్త భూమిపై ప్రకటించుటకు అధికారంలో ఉన్నవారికి, విద్యావంతులకు, ధనికులకు మత నాయకులకు ఇవ్వలేదు. ఈ సువార్తను విన్న మనము కూడా గొఱ్ఱెల కాపరులవలె త్వరగా వెళ్ళి మనకు ఇవ్వబడిన యేసయ్యను గూర్చిన ఆనవాలు – వారికి పొత్తిగుడ్డలతో చుట్టబడిన శిశువు ఒక్కటే ఆనవాలు. అయితే మనకు దేవదూత గొఱ్ఱెలకు చెప్పటం, గొఱ్ఱెల కాపరులు ఆ శిశువును చూడగలగటం తూర్పు దేశమున ఉదయించిన నక్షత్రము, యేసయ్య సిలువ మరణ, పునరుత్థానము ఇవన్నీ ఆనవాళ్ళుగా ఉన్నాయి. ఈ ఆనవాళ్ళ ద్వారా మన హృదయంలో, ఆత్మలో ఆయనను వెదకి మన హృదయాలలో ఆయన పుట్టునట్లుగా దేవుని అడుగుదాం. ఈ సువార్త "మీ కొరకు పుట్టియున్నాడు" అని ప్రచురము చేయుచు అనేక హృదయాలలో యేసు పుట్టునట్లు ప్రకటిద్దాం. ఆచారముగా సంప్రదాయంగా సంవత్సరమునకు ఒక క్రిస్మస్ కాక అనేకమంది హృదయాలలో యేసు పుట్టునట్లు చేసి పుట్టినప్పుడల్లా క్రిస్మస్ చేయుచూ అనేక క్రిస్మస్‌లు చేయాలని ఆశిద్దాం. మెస్సయ్య రాక కొరకు ఎదురు చూచు వారికి మెస్సయ్య మీ కొరకు పుట్టియున్నాడని ప్రకటిద్దాం.




## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ–మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

సాక్ష్యము

3

# బాంబులు పట్టిన చేతిలో బైబిల్...!

ఇలాంటి భయంకర స్థితిలో నేనూ, నా భార్యా మద్రాసు వెళ్ళాము. అక్కడ నా భార్య నన్ను లేమెన్సు ఇవాంజిలికల్ ఫెలోషిప్‌కి తీసుకువెళ్ళింది. అక్కడ దైవసేవకునికి నా భయంకర స్థితిని వివరించాను. వారు నా కోసం ప్రార్థించారు. దైవసేవకులలోని దేవుని ప్రేమ నన్నెంతో ఆకర్షించింది. వారు నాకోసం ప్రార్థించడం మొదలుపెట్టారు. ముఖ్యంగా దైవ జనులు జాషువా డానియేల్‌గారు, జి.పి. సాల్మన్‌గారు, డా॥ విట్సన్‌పాల్ గారు, డి.సి. బాపనయ్య గారు ఎంతో ప్రార్థనా పూర్వకంగా, ప్రేమతో రక్షణ మార్గాన్ని నాకు బోధించారు. యేసుక్రీస్తు ప్రభువు ప్రేమను గురించి, ఆయన దైవత్వం గురించి నాతో చెప్పారు. “ఈయన నిజమైన దేవుడో కాడో చూద్దాం” అనుకున్నాను.

వారు చెప్పినది చెయ్యడం మొదలుపెట్టాను. దేవుడు ప్రార్థనలకు జవాబిస్తాడనీ, మాట్లాడతాడనీ వారు చెప్పారు. అది నిజమో కాదో చూద్దామనుకొని నేనొక గదిలోకి వెళ్ళి చిన్న ప్రార్థన చేశాను, “నన్ను క్షమిస్తావా? నాకు రక్షణ ప్రసాదిస్తావా?” అని తెలిసి తెలియని ప్రార్థన చేయగా ప్రభువు ఆశ్చర్యకరంగా ఆ గదిలో వాక్యం ద్వారా నాతో మాట్లాడాడు. “ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను. మీరు పైనుండి శక్తిపొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను” (లూకా 24:49). ‘పైనుండి శక్తి’ అంటే “రక్షణ” అని నాకు అర్థమయింది. పట్టణంలోనే నిలిచి ఉండటమంటే నేను చెన్నైలోనే ఉండిపోవాలని. దేవుని మాటకు లోబడి చెన్నైలోనే ఉండిపోయాను. మరింత పట్టుదలగా ప్రార్థించసాగాను. నా పాపాలు ఒప్పుకోసాగాను. ఆయనకు వ్యతిరేకంగా నేను చేసిన వాటన్నిటినీ ఆయన ఎదుట ఒప్పుకున్నాను. ఆరేళ్ళ ప్రాయం నుండి సిగిరెట్లు తాగిన సంగతి మొదలుకొని రాజకీయాల్లో నేను చేసిన ప్రతిపాపం ఒప్పుకొని దేవుని క్షమాపణ కోరాను. నా మూలంగా ఎన్ని విలువైన ప్రాణాలు పోయాయో వాటన్నింటి గురించి దేవునియొద్ద క్షమాపణ కోరాను. నా హృదయం సజీవ దేవుని ఆలయమనీ, దానిని పవిత్రంగా ఉంచాలనీ దేవుని సేవకులు చెప్పారు. నా హృదయాన్ని పవిత్రంగా ఉంచుకోవాలని నిర్ణయించు కున్నాను. అప్పటినుండి దేవుని శక్తి నాలో పనిచెయ్యడం మొదలైంది. నా సిగరెట్టు ప్యాకెట్ పారేస్తుంటే నాకే ఆశ్చర్యం వేసింది. వెనువెంటనే తాగుడు మానేశాను. అబద్ధాలు, మోహపు చూపులు మానుకున్నాను. పవిత్రమైన జీవితం గడపసాగాను. నా భార్య సుదీర్ఘకాలం పాటు చేసిన ప్రార్థనలకు ఇప్పుడు ప్రత్యేకమైన అద్భుతరీతిని దేవుని జవాబు దొరికింది.

దైవసేవకులు నా ఆత్మపట్ల ఎంతో భారం కలిగి మనః స్ఫూర్తిగా ప్రార్థించారు. దేవుని హస్తం నాపై ప్రత్యేకరీతిలో ఉండబట్టి నా రాజకీయ జీవితానికి హానిచేసినవారినీ, గాయ పరచినవారినీ క్షమాపణ అడగడం మొదలుపెట్టాను. నేనిది చేయడం ఆరంభించినప్పుడు ప్రభువు నాతో మరింత తరచుగా మాట్లాడసాగాడు. ఒకరాత్రి నేను కల ద్వారా నాతో మాట్లాడమని దేవునికి ప్రార్థించి పడుకున్నాను. ఆ రాత్రే దేవుడు నాతో మాట్లాడాడు. ఆ కలలో నేను ఇతరులపై చేతులుంచి ప్రార్థిస్తున్నాను. కొందరు నా చేతులు పట్టుకుని తమ తలలపై పెట్టుకుంటున్నారు. ఆ తెల్లవారి మేల్కొన్నాక నాకేమీ అర్థం కాలేదు. “అది పాస్టర్లు చేసే పని కదా” అన్నది నా ప్రశ్న. నా ప్రార్థనలు కొనసాగించాను.

కొన్ని రోజుల తర్వాత దేవుడు మళ్ళీ మాట్లాడాడు. ఈసారి యెషయా 42:6 ద్వారా. బైబిల్‌లోని ఆ వచనం మీద దేవుని వెలుగు పడింది. “గ్రుడ్డివారి కన్నులు తెరచుటకును బంధింపబడినవారిని చెరసాలలో నుండి వెలుపలికి తెచ్చుటకును, చీకటిలో నివసించువారిని బంధీగృహములో నుండి వెలుపలికి తెచ్చుటకును, యెహోవానగు నేనే నీతి విషయములలో నిన్ను పిలిచి నీ చేయి పట్టుకొనియున్నాను” దేవుడు తన హస్తంతో నన్ను ముట్టాడు. అదొక పరలోక సూచన. ఈ ప్రకారంగా దేవుడు నన్ను తన పరిచర్యకు పిలిచాడు. ఆ పిలుపును ధృఢపరచుకో డానికి ఉపవాసముండి ప్రార్థించాను. మూడవరోజు ఉదయం నిద్రలో ‘నిర్గమ 4, నిర్గమ 4, నిర్గమ 4, నిర్గమ 4.’ అని దేవుని స్వరం విన్నాను. ఆ వాక్యభాగం

చదివినప్పుడు దేవుడు మోషేను సేవకు ఎలా పిలిచాడో అర్థం అయ్యింది. యేసుక్రీస్తు నిజదేవుడని నేను గ్రహించి రాజ కీయాలు వదిలెయ్యాలని నిర్ణయించుకున్నాను. క్రమంగా దేవునితోనూ, మనుషులతోనూ, నన్ను నేను సరిచేసుకో సాగాను. నా భార్యను కూడా క్షమాపణ కోరాను. సుమారు 200 మందికి క్షమాపణ చెప్పాను. ఒక తప్పిదం గురించి గవర్నరుకు క్షమాపణ లెటరును 1994 మార్చి 30వ తేదిని రాత్రివేళ పోస్టుచేసిన ఆ క్షణంలోనే నా తలలో నుండి పెద్ద బరువు దొర్లిపోయినట్లు అయింది. ఆ క్షణంలోనే దేవుని శాంతి నాలో నిండిపోయింది. నా జీవితంలో అంతకు ముందెన్నడూ అలాటి శాంతిని నేను అనుభవించలేదు. ఎంత తేలికగా అనిపించిందంటే నా మెడ మీద తల ఉందా, లేదా అన్నంత తేలికయ్యింది. ఈ విధంగా దేవుడు నన్ను మరోసారి దర్శించి నాకు గొప్ప రక్షణ, శాంతి సమాధానం ప్రసాదించాడు.

ఈ రక్షణ గురించి మరొకసారి నాతో మాట్లాడమని దేవుణ్ణి అడిగాను. నేను క్షమాపణ పొందిన వ్యక్తినని దేవుడు నాతో చెప్పాడు, "నేనును నీకు శిక్ష విధింపను" (యోహాను 8:11) అనేది నాకు దేవుడు ఇచ్చిన వాగ్దానం. నాలో పాతవి గతించి సమస్తం నూతనమైనాయి. ప్రజలు గొప్ప మార్పును నాలో చూశారు. వారు తమ కళ్ళతో తామే నమ్మలేకపోయారు. దేవుని కాంతితో నా ముఖం వెలిగిపోతున్నది. నా ఎడమ ప్రక్క పక్షవాతం పోయింది. నిద్రలేమి, మనశ్శాంతి లేక పోవడం, అవన్నీ పాత, గతించిన సంగతులు. మద్యం, సిగరెట్లు, రాజకీయాలు, పాపం, వీటన్నిటి నుండి విముక్తి లభించింది. దేవుడు నన్ను ఈ లోకబంధకాల నుండి విడిపించాడు. క్రీస్తులో నేనొక నూతన వ్యక్తిని. ఒకప్పుడు నేను మరణమంటే భయపడేవాణ్ణి, అయితే ఇప్పుడు నా మరణం తరువాత నేనెక్కడికి వెళ్తానో నాకు తెలుసు. పరలోకంతోనూ, దేవునితోనూ నాకు సన్నిహిత సంబంధం ఉంది. ఇంతకు ముందు ఒక వ్యక్తికి ధనం, సంపదలు ఉంటే అతడు దేవుని దీవెనలు పొందినవాడని నేను తలంచేవాణ్ణి. అది తప్పని, ఎవరైతే గొఱ్ఱెపిల్ల రక్తంలో కడుగబడి పరిశుద్ధులై, దేవుని రక్షణ అనుభవిస్తారో వారే దీవెనలు పొందినవారని నేను గ్రహించాను. క్రీస్తులో ఈ నూతన జీవితం ఒక అద్భుతం. 'ఇది ఎర్ర సముద్రం పాయలైనట్లుగా ఉంది' నాలో కలిగిన ఈ మార్పు గురించి నా భార్య స్పందన ఇది.

## రాజకీయాలకు మైఖేల్ గుడ్‌బై

రాజకీయాలకు పూర్తిగా స్వస్తి చెప్పినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు మైఖేల్ విజయకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కడపలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి పైవిధంగా ప్రకటిం చారు. తాను క్రీస్తును నమ్ముకున్నాడని, సమాజసేవయే ప్రభుసేవగా స్వీకరించాలని అనుకున్నట్లు పేర్కొన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నకాలంలో ఎవరినైనా నొప్పించి ఇబ్బంది లకు గురిచేసి ఉంటే వారందరికి క్షమాపణలు తెలుపుకుంటు న్నానని అన్నారు. తన జీవితాంతం వరకు ఎట్టి పరిస్థితుల్లోను రాజకీయాల్లోకి ప్రవేశించనని స్పష్టంచేశారు. తనకున్న అన్ని అలవాట్లను మానుకున్నానని ఇక నుంచి ప్రశాంత జీవితాన్ని గడుపుతానని పేర్కొన్నారు. మైఖేల్ విజయకుమార్ 1982 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన 1982 లో జమ్మల మడుగు భూమి అభివృద్ధి బ్యాంకు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. తరువాత 1985 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మలమడుగు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 1989లో తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడి పోయారు. ఏడాది కిందట తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

### ★ : పాఠకులకు ముఖ్య గమనిక : ★

'పరిశుద్ధత' మాసపత్రిక ఆన్‌లైన ఎడిషన్ ప్రారంభించిన తర్వాత పత్రిక కావాలని అభ్యర్థిస్తున్న వారి సంఖ్య గణనీ యంగా పెరిగింది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా మేము ఎప్పుడు పత్రిక చందా గురించి పాఠకులను అడగలేదు. అయితే క్రొత్తగా పత్రిక కావాలంటున్న వారికి పంపించా లంటే ఎక్కువ పత్రికలు ముద్రిం చాలి. కాబట్టి పాఠకులు చందా తప్పని సరిగా కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఒకవేళ పత్రిక చదివే తీరిక లేక మీరు చదవక పోతుంటే పత్రిక 'స్టాప్' చెయ్యమని 9440217726 నంబరుకు మాకు ఒక్క మెసేజ్ పెట్టటం వలన, ఆ పత్రికను కొత్తవారికి పంపిస్తాము. **పాఠకులకు మేము ఇలాంటి అభ్యర్థన పంపినప్పుడు చాలామంది స్పందించటం లేదు. కాబట్టి అసలు వారు పత్రిక చదువుతున్నారో లేదో కూడా అర్థంకాని పరిస్థితి. కాబట్టి మా అభ్యర్థనలకు స్పందించని వారు పత్రిక చదవని వారు గానే భావించి, జనవరి-2017 నుండి వారికి పత్రిక నిలిపి వేయుటకు నిర్ణయించాము.** కావున చందా చెల్లించని వారు డిసెంబరులోపు చందా చెల్లించగలరు. **-ఎడిటర్**

# లోకం తీరు

4

(పుట్టుక చావు మధ్య సంబరం)

**"మనుష్యుడు ఏపాటివాడు? అతని ఘనపరచనేల? అతని మీద నీవు మనస్సు నిలుపనేల?" యోబు 7:17**

ఎంతో మంచి జీవితాన్ని అనుగ్రహించే దేవుని దగ్గరకు మనిషి రాలేకపోవడానికి కారణం దేవున్ని హృదయ పూర్వకంగా నమ్మలేకపోవడమే. మనం దేవున్ని హృదయ పూర్వకంగా నమ్మలేకపోవడానికి కారణాలు ఏంటి? మనం ఏ ఏ విషయాల్లో దేవున్ని నమ్ముతాము? అసలు దేవుడు ఎవరు? దేవుడు ఉన్నాడో లేడో మనం ఎలా తేల్చుకోవాలి? దేవుడు మనకు ఏ ఏ విషయాల్లో సహాయం చేస్తాడు? దేవుడు వుంటే మనిషికి ఎందుకు ఇన్ని కష్టాలు పెట్టాడు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు దేవున్ని అన్వేషించే ప్రతి మనిషిని నిత్యం తొలుస్తుంటాయి. ఆదాము నుండి ఇప్పటి వరకు ఈ భూమ్మీద జీవించి, చనిపోయిన వారు వేలకోట్లలో ఉండొచ్చు. చనిపోయిన వాళ్ళలో గొప్ప గొప్ప వాళ్ళు ఉన్నారు. దేవుడు తన స్వహస్తాలతో సృజించిన ఆదాము, భూమ్మీద ఎక్కువ కాలం జీవించిన మెతూషెల (969 సం॥లు), విశ్వాసులకు తండ్రి అయిన అబ్రాహాము, భూమ్మీద సాత్వీకుడు, దేవుని ఇల్లంతటిలో నమ్మకమైన మోషే, దేవుని చిత్తానుసారుడైన దావీదు, భూమ్మీద అత్యంత జ్ఞానవంతుడు, ధనవంతుడు అయిన సొలొమోను, క్రీస్తును పోలి నడుచుకున్న పౌలు, ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్, గొప్ప అందగత్తెగా పేరు తెచ్చుకున్న క్లియోపాత్ర, ఇండియాలో తన చివరి శ్వాస వరకు పేదల కోసం పాటుపడ్డ మదర్ తెరీసా అందరూ చనిపోయారు. ఎప్పుడు చనిపోతామో తెలియదు, చాలా కాలం బ్రతుకు తాములే నిదానంగా దేవుని దగ్గరకు వెళ్ళొచ్చు, వీలు చూసుకొని దేవుని పని చెయ్యొచ్చు, చావబోయే ముందు దేవునికి సమర్పించుకుందాము అని చాలామంది అనుకుంటుంటారు. అలా అనుకోవడం వల్ల దేవుడు అనుగ్రహించే సంతోషకరమైన జీవితాన్ని దూరం చేసుకుంటారు.

సరే, అంతా బాగానే వుంది. మనుషులన్నాక ఎన్నో బలహీనతలు ఉంటాయి. కొన్నిటిని అధిగమిస్తారు, కొన్నిటిని అధిగమించలేరు. అయితే దేవున్ని నమ్మేవారికి దేవుడు వారి బలహీనతలను అధిగమించడానికి సహాయం చేస్తాడు. కొన్నిసార్లు దేవుడు ఆయన బిడ్డల్ని పరీక్షిస్తాడు. ఎందుకంటే వాళ్ళు దేవునిలో ఇంకా ఎదగ టానికి, దేవున్ని ఇంకా నమ్మటానికి. అలాంటి పరీక్షలని మనం నిశితంగా గమనించు కోవాలి. వాక్యం మనలో లోతుగా వుంటే అలాంటి పరీక్షలని తేలిగ్గా గుర్తించ వచ్చు. ఎప్పుడైతే మనం మన జీవితాన్ని దేవునికి అప్పజెప్తామో అప్పుడు దేవుడు మన యొక్క మొత్తం బాధ్యత తానే తీసుకుంటాడు.

దేవుడు మనిషిని తన స్వరూపముతో, తన పోలిక చొప్పున చేశాడంటేనే దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడో అర్థం చేసుకోవచ్చు. సృష్టి మొత్తాన్ని నోటి మాటతో చేసి మనిషిని మాత్రం తన స్వహస్తాలతో చేశాడు. చేతితో స్పృశించాడు. తాకటంలో తన ప్రేమని చూపించాడు. తన నోటిలో నుండి నరుని నాసికారంధ్రములలోకి జీవవాయువును ఊదాడు. దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడంటే తను మనిషిని సృజించ టానికి ముందే మనిషికి అవసరమైన పత్రిది మనిషికోసం సృజించాడు. మనిషిని సృజించాక దేవుడు ఇంకేమి సృజించ లేదు. స్త్రీని మనిషిలో నుండి తీశాడు గనుక స్త్రీ ప్రత్యేమైన సృష్టికాదు. దేవుడు మనిషిని సృజించాక వారికి స్వేచ్ఛ ఇచ్చాడు. ఆ స్వేచ్ఛకి అర్థమే 'మంచి చెడ్డల తెలివినిచ్చే చెట్టు'. దేవుడు ఆ చెట్టును వేయకపోయినట్లయితే మనిషి జీవితం యాంత్రికమైనదిగా

**పుట్టుక**

**దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది.2:7)**

ఉంటుంది. దేవుడు మనిషికి స్వేచ్ఛ యిచ్చింది మనిషి తనను సృష్టించిన సృష్టికర్తను గుర్తించి తనకు తానుగా తన సృష్టికర్తకు కృతజ్ఞతా భావంతో దేవుడు చెప్పిన ఆజ్ఞలను అనుసరించటానికి. కాని మనిషి తన స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తూనే ఉన్నాడు. స్వచ్ఛందంగా తన జీవితాన్ని దేవునికి ఇవ్వడానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదు.

మనిషి దేవునికి తన జీవితాన్ని ఇవ్వలేకపోవడానికి కారణం ఏమిటంటే తన జీవితానికి ఎంతో విలువ ఇచ్చుకోవడం వల్ల. మనిషి ఈ భూమ్మీద జీవించే జీవితం తనకు ఎంతో ప్రీతిపాత్రంగా ఎంచుకోవడం వల్ల. తనకు సంబంధించిన అవసరతలన్నీ తానే సంపాదించుకోవాలన్న అపోహతో తన జీవితాన్ని దేవునికి దూరం చేసుకుంటాడు.

దేవుడు మనిషిని సృజించినప్పుడు మనిషికి ఆహారం తప్ప ఇంకేమి సిద్ధపరచలేదు. బట్టలు కాని, ఇల్లు కాని ఏమి ఇవ్వలేదు. అంటే అవేవి మనిషికి అవసరం లేదని అర్థం. ఆహారం కూడా తను కష్టపడి సంపాదించుకోకుండా ఒక పెద్ద తోట నిండా అనేక రకాలైన పండ్లను మనిషికి ఇచ్చాడు. ఇదీ దేవుడు మనిషిని ప్రేమించిన విధం. అయితే మనిషి తనకు అవసరం లేని దానికోసం దేవుని ఆజ్ఞని ధిక్కరించటం వల్ల అనేక కష్టాలపాలయ్యాడు.

**చావు**

**ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది.3:18)**

సరే, అప్పుడు ఆదాము యొక్క స్థితిని ఇప్పుడు మనం మన జీవితాలకి అన్వయించుకుంటే, ఇప్పుడు కూడా దేవుడు ప్రతి మనిషికి వారి జీవిత కాలానికి అవసరమైన ప్రతిదీ సిద్ధం చేసే వుంచాడు (దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. 1కొరింథీ. 2:9). అయితే ఎవరైతే దేవుని ప్రేమిస్తారో వారు మాత్రమే వాటిని కనుగొనగలరు. అలా దేవుని ప్రేమించే వారికోసమే ఈ సృష్టిమొత్తం చేయబడింది. వారి కోసమే ప్రతిదీ పనిచేస్తుంది. సృష్టిలోని ప్రతి మేలు వారికోసమే జరుగుతుంది (దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నది. రోమా 8:28).

దేవుని ప్రేమించని వారు తమ మంచిచెడ్డలు తామే చూసుకుంటూ అనేక కష్టానష్టాలకు గురౌతుంటారు. ఆహారము, వస్త్రాలు, గృహము, ఆస్తిపాస్తులు సంపాదించుకోడానికి జీవితంలోని ప్రతిక్షణాన్ని వినియోగిస్తారు. అందువల్ల దేవుడు మనిషికి ఇచ్చిన సుఖసంతోషాలకు దూరమౌతారు. ఇదంతా మనిషి దేవున్ని నమ్మకపోవడం వల్ల కలిగే అనర్థం. దీనంతటికి మనిషి తానే బాధ్యత వహించాలి. దేవున్ని ఏ మాత్రం నిందించానికి వీలు లేదు.

ప్రతిరోజూ బైబిల్ చదివినా, ప్రార్థన చేసుకున్నా, ప్రతి ఆదివారం క్రమం తప్ప కుండా చర్చికి వెళ్లి వాక్యం విన్నా మనుష్యులు దేవున్ని ఎందుకు నమ్మలేకపోతున్నారు? దేవున్ని నమ్మకుండా ఇవన్నీ చేయడం వల్ల దేవుడు సంతోషిస్తాడని ఎలా అనుకుంటారు? ఎందుకు జీవితాన్ని బరువుగా, భారంగా ఈడ్చుకుంటూ వెళ్తారు? ఏం సాధిస్తారు? దేవుడు పెట్టిన నియమ నిబంధనల్ని దిక్కరించి ఏం సాధిస్తారు? ప్రపంచమంతా పోయేదారిలోనే పోవాలనుకోవటం డబ్బు ద్వారా, చదువు ద్వారా, ఉద్యోగం ద్వారా, వ్యాపారం ద్వారా, పదవుల ద్వారా, ప్రజల ముందు గొప్ప పేరు సంపాదించుకోవాలనుకోవటం, దాని కోసం అష్టకష్టాలు పడటం, శారీరక శ్రమ, మానసిక వత్తిడి, అనుకున్నది జరగనప్పుడు జీవితం మీద విరక్తి కలగటం ఇదంతా దేవుని ఆశీర్వాదం వలన వస్తుందా? యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును. నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును. కీర్తనలు 37:4,5; **(ఇంకావుంది)**




- *Emmanuel Rajendra*

చిన్నపిల్లల పేజి

# క్రిస్మస్ - వాస్తవగాధ

పిల్లలూ బాగున్నారా? క్రిస్మస్ పండుగ వచ్చేసింది. మరి అందరూ కొత్తబట్టలు కొనుక్కొని, పిండివంటలు చేసుకొని, గ్రీటింగ్‌కార్డ్స్ పంచుతూ బిజీబిజీగా ఉంటారు కదా! అయితే పేరుకే యేసు పుట్టినరోజు, ఈ బిజీలో యేసుప్రభువును జ్ఞాపకం కూడా చేసుకోరు. అవునో కాదో ఈ కథ చదివితే మీకే తెలుస్తుంది

ఐర్లాండు దేశంలోని ఒక పెద్ద పట్టణములో ఫుల్ల్ ఫుల్ష్టోన్ కృశ్చవ్ అనే ఒక గొప్ప ధనవంతుడు ఉండేవాడు. అతనికి అన్నీ సౌకర్యాలు ఉన్నాయి కానీ సంతానము లేదు. అందుకని ఆ భార్యాభర్తలు ఎప్పుడూ దుఃఖంతో జీవిస్తూ ఉండేవారు. సంతానము కొరకు వారు చేయని పూజలు, వ్రతాలు లేవు. ఎట్టకేలకు ఒక ఫాదరు వారి గృహాన్ని దర్శించి ప్రార్ధనలు జరిపించి మీరు ఈ విధంగా జీవించినట్లయితే దేవుడు సంతోషించి మీ కోరిక తీరుస్తాడు అని చెప్పాడు. వారు ఆ విధంగానే ఎంతో భక్తిశ్రద్ధలతో ఆయన చెప్పిన విధంగా చేయటం వలన దేవుడు సంతోషించి వారికి చక్కని మగ సంతానాన్ని ప్రసాదించాడు. ఇక వారి సంతోషానికి పట్టపగ్గాలు లేవు. పిల్లవాడే వారి సర్వ స్వము. ఎప్పుడూ ఆ బాబుని గురించే వారి ధ్యాసంతా. అన్నీ ఆ బాబు కొరకే చేసేవారు. ఆ బాబు పేరట ఒక పెద్ద ఇల్లు, మంచి గుఱ్ఱపు బగ్గీ (అప్పుడు ధనవంతులు గుఱ్ఱపు బండ్ల మీదే ప్రయాణం), మంచి మంచి జాతి గుఱ్ఱాలు ఆ విధంగా ఎన్నో పిచ్చిపిచ్చిగా చేసేవారు.




బాబు మొదటి జన్మదినము వచ్చింది. ఆ వేడుక ఆడంబరంగా జరిపించాలని నిశ్చయించి ఎంతోమంది ధనవంతులైన తమ బంధువులను, వ్యాపారస్థులను, నగర పాలకులను ఆహ్వానించి గొప్ప విందు కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఇంటి నిండా పనివారే. ఆ రోజు చాలా హడావిడిగా వుంది. మంచి ఖరీదైన వంటకాలు చేయటంలో కొందరు, అతిధులను ఆహ్వానించడంలో కొందరు, ఇంటి అలంకరణలో కొందరు మునిగిపోయి వున్నారు.

సాయంత్రం 5 గంటలకే చీకటి పడిపోతుంది. అతిధులు ఒక్కొక్కరే రాసాగారు. అందరూ ఖరీదైన దుస్తులతో గొప్ప గొప్ప ఖరీదైన గుఱ్ఱాలని కలిగిన బగ్గీలలో రాసాగారు. అది మిక్కిలి మంచు కురిసే కాలము కాబట్టి అందరూ ఖరీదైన లాంగ్‌కోట్స్, తమ విలువైన వస్త్రాల మీద ధరించి వస్తున్నారు. లాంగ్‌కోట్స్ చాలా బరువుగా కూడా ఉంటాయి. ఇవి తగిలించుకోడానికి ఒక గది, స్టాండ్సు ఉంటాయి.

బాబు తల్లి బంధువులు చాలామంది రావటం వలన వారికి వసతులు చూడటానికని బాబు కొరకు ప్రత్యేకంగా నియమించిన ఆయాకి బాబుని అప్పగించి బంధువులను సంతోష పరచడంలో మునిగి పోయింది. తండ్రి గొప్ప గొప్ప అతిధులతో తమ గొప్పలు చెప్పుకుంటూ సమయం గడుపుతూ ఉన్నాడు. రాత్రి 10 గంటలకు డ్యాన్సు కార్య క్రమము, గొప్ప గొప్ప వారి విందులలో ఉండే ప్రత్యేకమైన త్రాగుడు కార్యక్రమం, చిందుల కార్యక్రమం మొదలయ్యింది. ఆడువారు మగ వారు కలసి నాట్యం చేయటం వారి సాంప్రదాయము. కృశ్చవ్, అతని భార్య అతిధులతో కలిసి నాట్యము చేస్తూ త్రాగుతూ సంతోషిస్తున్నారు.

ఇక్కడ బాబు కొరకు నియమించబడిన ఆయా 22 సంవత్సరాల యవ్వనస్తురాలు. (అక్కడ ఆయాలుగా యవ్వనస్తులనే నియమిస్తారు). ఆమె ప్రియుడు ఆ సమయానికే అక్కడికి వచ్చి ఆమెని పిలిచాడు. బాబు నిద్రపోతున్నాడు. మరలా వెంటనే వచ్చేయొచ్చని బాబుని అక్కడే వున్న ఒక ఉయ్యాల లాంటి బాక్సులో చక్కగా పరుపు అమర్చి గోడ ప్రక్కగా పెట్టి వెళ్ళిపోయింది. అయితే సంగతేమిటంటే, ఆ ఉయ్యాలలాంటి బాక్సు ఉన్న పైగా ఈ లాంగ్‌కోట్స్ తగిలించుకునే స్టాండు ఉంది. ధనవంతుని ఇంట విందు కాబట్టి అతిధులు ఎక్కువగా వస్తున్నారు. అందరికీ లాంగ్‌కోట్స్ ఉన్నందున వారు వాటిని అక్కడే ఉన్న స్టాండుకి తగిలిస్తున్నారు.

అందులో ఒక కోటు జారి బాబు వున్న ఉయ్యాల మీద పడి బాబును కప్పి వేసింది. తరువాత వచ్చే వారు అది బాబు ఉన్న ఉయ్యాల అని గ్రహించక తగిలించుకోవడానికి స్థలము లేక ఒకరి తర్వాత ఒకరు ఆ బాబు ఉన్న ఉయ్యాల మీదనే వేసి చక్కా విందు, నాట్యాలకి వెళ్ళిపోయారు.

అందరూ ఇలా ఉండగా 12 గంటలు అయ్యింది. బాబు పుట్టిన రోజు ప్రవేశించింది. కేక్ కట్ చేయాలి. అందరూ కలసి బాబుకి గ్రీటింగ్స్ చెప్పాలి. కనుక తల్లి వెంటనే ఆయా కొరకు వెదకింది. అయితే ఆయా బాబు సంగతి మరచి తన ప్రియుడితో హోటల్‌లో ఉండిపోయింది.

ఇక్కడ అందరు ఆయా కోసం వెదుకుతున్నారు. తలా ఒక విధంగా మాట్లాడుతున్నారు. తల్లికి పట్టలేని దుఃఖము వచ్చేసింది. పెద్దగా ఏడ్వటం మొదలు పెట్టింది. ఇంటా బయటా అంతా వెదికారు. కానీ ఎక్కడా బాబు జాడకానీ, ఆయా జాడకానీ కనబడలేదు. కొందరు పోలీస్ రిపోర్టు ఇవ్వడానికి పరిగెత్తారు. కొందరు ఆయా ఇంటికి పరు గెత్తారు. అయినా జాడలేదు.

12 గంటల నుండి 3 గంటల వరకు దేవులాట కార్యక్రమము జరిగింది. ఇక తల్లిదండ్రుల గోడు చూడలేక వచ్చిన బంధువు లంతా ఒక్కొక్కరే జారుకోవడం మొదలు పెట్టారు. పోయేటప్పుడు తమ తమ లాంగ్‌కోట్స్ తీసుకొని వెళ్తున్నారు. ఉన్నట్టుండి పెద్ద కేక "ఇదుగో బాబు" అని. అందరూ ఉలిక్కిపడ్డారు. ఎక్కడ ఎక్కడ అంటూ పరుగెత్తు కుంటూ వచ్చారు. తల్లి గభాలున బిడ్డని ఎత్తికొని ముద్దులు పెట్టటం మొదలు పెట్టింది. అయితే వెంటనే పెద్దగా అరిచింది. ఆ బాబు అచేతనంగా ఉన్నాడు. ఈ లాంగ్‌కోట్స్ అతని మీద పడటం వలన ఊపిరి ఆడక ఆ బాబు ఎప్పుడో చనిపోయాడు. ఇక తరువాత పరిస్థితి వ్రాసి మిమ్ములను దుఃఖ పెట్టడం నాకిష్టం లేదు. తల్లి దండ్రులు, బంధువులు గుండెలు అవిసేలాగున ఎంత రోదించారో మనం ఊహించగలం.

ఇది క్రిస్మస్ వేడుకకు మంచి నిదర్శనం. ఆ బిడ్డ జన్మదినమున బిడ్డను నిర్లక్ష్యము చేసి వారి విందు వినోదాలలో మునిగిపోయరు. బిడ్డకు ఆనందము కలిగించే పనులు తల్లి దండ్రులు బిడ్డను ఎత్తుకొని బంధువులకు, మిత్రులకు చూపించి దేవుడు తమను ప్రేమించి ఇచ్చిన బిడ్డ అని అందరికీ సాక్ష్యం చెప్పటం మరచి తమ సంతోషాలలో మునిగిపోయి బిడ్డను పోగొట్టుకున్నారు.

ఆలోచించండి. మనము చేసే ఈ క్రిస్మస్ పండుగ అలా ఉందేమో. క్రీస్తుకు ప్రాముఖ్యత ఇవ్వకుండా క్రీస్తుని సంతోషపరచ కుండా క్రీస్తులేని క్రిస్మస్ పండు గను చేసి దేవుని దుఃఖ పెడుతున్నామేమో ఆలోచించండి. క్రీస్తుతో క్రిస్మస్ చేసి దీవెనలు పొందుదాము.

## ఉత్తరాలు

మీరు పంపించుచున్న పరిశుద్ధత మా జీవితాలకు ఎంతో మేలుకరముగా ఉంటున్నది. మంచి మంచి వాక్య సందేశాలు మేము నేర్చుకొని అనేకమందికి పుస్తకాన్ని యిచ్చి చదువుచు బాగా వ్రాశారు అని అంటున్నారు. చాలా సంఘాలలో మీరు వ్రాసిన మాటలు చెప్పు చున్నాము.

**పాస్టర్ పి. రమేష్, గుంటూరు**

పరిశుద్ధత పత్రిక మాకు ఆత్మీయంగా ఎంతో దీవెన కరంగా ఉంది. ప్రతినెలా ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఉంటాము. పత్రికలో మంచి మంచి వ్యాసాలు, మీరు చేస్తున్న పరిచర్య అన్నీ మాకు ఆత్మీయంగా దీవెన కరంగా ఉన్నాయి. మామయ్యకథలు చిన్నపిల్లలకి బాగా అర్థమయ్యే విధంగా ఉన్నాయి. **కె.వాణికుమారి, చీరాల**

నా పేరు మణిబాబు. నాకు 2 సం॥ల నుండి పత్రిక పంపిస్తున్నారు. మీకు నా కృతజ్ఞతలు. 2002లో నేను మీ దగ్గర బైబిల్ క్లాసులో చేరాను. అప్పటి నుండి నేను దేవుని సేవ చేస్తున్నాను. పత్రిక ప్రతినె చదివి వాక్యము, సాక్ష్యాల ద్వారా నేను నా కుటుంబం చాలా దీవించబడింది. మీకు నా హృదయపూర్వక వందనములు. **మణిబాబు, విజయవాడ**

మీ పత్రిక చాలా బాగుంది. దీనిని ఖైదీలకు అనగా జైలునందు ఉండు ముద్దాయిలకు పంపిన యెడల వారి మార్పునకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తద్వారా దేవుని వాక్య ప్రకారము నడుచుకొనువారము అగుదుము. విరిగి నలిగిన హృదయము దేవునికి అతి ఇష్టమైనది కనుక తమరు దయచేసి పంపగలరు. **ఎన్.దోసరెడ్డి, సబ్‌జైలు, తెనాలి**

ప్రభువునందు ప్రియమైన పరిశుద్ధత ప్రధాన సంపాదకునికి, పరిశుద్ధత మాసపత్రిక చాలా బాగున్నది. సాక్ష్యములు ఆత్మీయంగా ఉన్నాయి. **జె. రమేష్, తెనాలి**

మీరు పంపించే పత్రిక మాకు ఉజ్జీవంగా ఉన్నది. పుస్తకంలోని అన్ని అంశాలు చాలా బాగున్నాయి. ఇలాంటివి ఇంకా ప్రచురించాలని ప్రార్థన.

**బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా**

# పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయ వచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తమునుబట్టి వారికి స్థలము కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. అయితే ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి నెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## 'పరిశుద్ధత' 2017 క్యాలెండర్

**రంగురంగుల 'పరిశుద్ధత' 2017 క్యాలెండర్ పాఠకులకు ఉచితం. కావలసిన వారు వెంటనే <CAL2017> అని టైపు చేసి మీ పేరు, మీ పత్రిక సీరియల్ నంబర్ 9440217726 నంబరుకి SMS పంపించి మీ కాపీ రిజర్వ్ చేసుకోండి. SMS పంపించిన వారికి మాత్రమే పంపబడుతుంది**

**బైబిల్ క్విజ్-24 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

**కె. సురేష్,** ఉప్పరపల్లె, ప్రొద్దుటూరు (మం), కడప.జిల్లా
**కె.వాణికుమారి,** చీరాల, ప్రకాశంజిల్లా
**జి.రోజమ్మ,** పేరాల, వేటపాలెం(మం), ప్రకాశంజిల్లా
**జి.వి.సుబ్బయ్య,** జీనేపల్లి, సిరివెళ్ళ(మం), కర్నూలుజిల్లా
**పాస్టర్ ఎ. మత్తయ్య,** నిర్మలనగర్, వినుకొండ(మం), గుంటూరు జిల్లా
**ఎన్. ప్రేమలత,** తిలక్‌నగర్, కడప, వైయస్సార్ కడపజిల్లా
**పి.అనిత,** ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా
**ఆర్.జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
**యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం), కృష్ణాజిల్లా
**పి.చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
**కె.కమల్,** శ్రీరాంపూర్, మంచిర్యాల(మం) ఆదిలాబాద్ జిల్లా
**యం.నరేష్,** చీమలమర్రి, చీమకుర్తి(మం) ప్రకాశం జిల్లా
**బి.ఎస్తేర్‌రాణి,** గోగులమూడి, పెదనందిపాడు(మం), గుంటూరుజిల్లా
**పి.ఎస్తేర్‌రాణి,** శంకవరప్పాడు, అద్దంకి (మం), ప్రకాశంజిల్లా
**శ్రీమతి సి.హెచ్. రాజామణి,** ధవళేశ్వరం, తూ.గో.జిల్లా
**పి. దేవదానం,** పెదదోర్నాల, ప్రకాశంజిల్లా
**కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
**బి.బాబు,** వెస్ట్ మాంబళం, చెన్నై
**కె.జాన్‌టోని,** ప్రకాశరావుపాలెం, నల్లజర్ల(మం), ప.గో.జిల్లా
**టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కిపురం (మం), తూ.గో.జిల్లా
**శ్రీమతి వి.శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
**కె. లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
**కె. ప్రేమారూత్,** నగరంపాలెం, గుంటూరు

జవాబులు పంపించిన ప్రతి ఒక్కరికి **"శాశ్వత రక్షణ"** అను పుస్తకము పోస్ట్‌ద్వారా పంపబడుతుంది

## బైబిల్ క్విజ్ - 24 జవాబులు

**1**. హూరాము (2దినవృత్తా.2:13) **2**. యాకీను (3:17) **3**. అబీనాదాబు (13:7) **4**. సుక్కోతుకును జెరేదాతాకును మధ్య (14:11) **5**. (6:42) **6**. హమాతునకు పోవు మార్గము మొదలుకొని ఐగుప్తు నదివరకున్న దేశములో నుండి (7:8) **7**. 900 మణుగులు (8:18) **8**. 40 సంవత్సరములు (9:30) **9**. హదోరామును (10:18) **10**. అబ్షాలోము (11:20) **11**. నయమా (12:13) **12**. 38 మంది 22 కుమారులు 16 కుమార్తెలు (13:21) **13**. 2,80,000 వేలమంది (14:8) **14**. మయకా (15:16) **15**. పాదములలో జబ్బు (16:12) **16**. అమస్యా (17:16) **17**. సిద్కియా (18:23) **18**. జెబద్యా (19:11) **19**. ఎలీయెజెరు (20:37) **20**. ఏలీయా (21:12)



# అక్షరయజ్ఞం

## క్రిస్మస్ స్పెషల్ బైబిల్ క్విజ్

మత్తయి, మార్కు లూకా, సువార్తల నుండి



**శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్**

1. మత్తయి సువార్తలోని ఇమ్మానుయేలు అను పేరు యెషయా గ్రంథములో ఏ అధ్యాయంలో ఉంది? (మత్తయి)
2. యేసుప్రభువు ఎక్కడ నుండి వచ్చి బాప్తిస్మము తీసుకున్నాడు? (మార్కు)
3. మరియ ఎలీసబెతుతో ఎంతకాలము ఉండెను? (లూకా)
4. పేతురు, ఆంద్రెయల పట్టణము ఏది? (యోహాను)
5. బాలుడైన యేసుని చంపజూచిన హేరోదు కుమారుని పేరేమిటి? (మత్తయి)
6. యేసుప్రభువు శిష్యుడైన లేవి తండ్రి పేరేమిటి?(మార్కు)
7. అన్న అను ప్రవక్త్రి యొక్క తండ్రి పేరేమిటి?(లూకా)
8. ఒకడు క్రొత్తగా జన్మించితేనేకాని అతడు దేవుని రాజ్యమును చూడడు అని యేసు ఎవరితో చెప్పెను? (యోహాను)
9. మత్తయి 4:4ను పోలిన వచనము ద్వితీయోపదేశ కాండములో ఎక్కడ ఉన్నది? (మత్తయి)
10. సేన అను దయ్యము పట్టిన వాడు స్వస్థత పొందిన తరువాత ఎక్కడ ఆ కార్యమును గూర్చి ప్రకటించెను?
11. శతాధిపతి యొక్క ప్రియుడైన దాసుని స్వస్థపరచిన తర్వాత యేసు ఏ ఊరికి వెళ్ళెను? (లూకా)
12. 5000 వేలమందికి పంచి పెట్టిన రొట్టెలు దేనితో (ఏ పిండితో) చేయబడినవి? (యోహాను)
13. అబ్రాహాము మొదలుకొని క్రీస్తు వరకు మొత్తం ఎన్ని తరములు? (మత్తయి)
14. పిల్లల రొట్టె తీసికొని కుక్కపిల్లలకు వేయుట యుక్తము కాదు అని యేసు చెప్పిన స్త్రీ ఏ దేశస్తురాలు? (మార్కు)
15. "ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను" అని యేసు ఎవరి గురించి ఎవరితో చెప్పెను? (లూకా)
16. లాజరు చనిపోయిన ఎన్ని దినములకు యేసు బేతనియ వెళ్ళెను? (యోహాను)
17. అర షెకెలు అను పన్నును యేసు తనతో పాటు ఉన్న ఏ శిష్యునికి చెల్లించమని చెప్పెను? (మత్తయి)
18. యేసుప్రభువు శిష్యులైన యాకోబు, యోహానుల తండ్రి పేరు ఏమిటి? (మార్కు)
19. యేసును చూచుటకు జక్కయ్య ఏ చెట్టు ఎక్కెను? (లూకా)
20. "ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉపయుక్తము" అని చెప్పిన ప్రధాన యాజకుని పేరు ఏమిటి? (యోహాను)

**గమనిక :-** మీ జవాబులను **SMS/Whatsapp/E-mail** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"క్రిస్మస్ స్పెషల్ బైబిల్‌క్విజ్"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. **E-mail** ద్వారా పంపేవారు సబ్జెక్ట్ దగ్గర మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, క్రిస్మస్ స్పెషల్ బైబిల్ క్విజ్ అని టైపు చేసి ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో 20 ప్రశ్నలకు జవాబులన్నీ ఒకే మెయిల్‌లో holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**

**"సువార్తలలోని యేసుకథ"**

**అను మూడు భాగముల మూడు పుస్తకములు (రూ. 225/-)**

**లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు** మరియు మీ **ఫోన్ (మొబైల్) నంబరు** తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.


## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| పాస్టరు కె. సామ్యేల్ రాజేంద్రగారు | రూ. 5,000 |
| పాస్టర్ కె. సంగ్రామ్, అమెరికా | రూ. 5,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 5,000 |
| పాస్టరు విజయచంద్రగారు, బెంగుళూరు | రూ. 3,000 |
| శ్రీమతి కె. కమలాసామ్రాట్, ఒంగోలు | రూ. 3,000 |
| శ్రీమతి ఆనీసైల్స్, హైదరాబాద్ | రూ 3,000 |
| శ్రీ కె. జోనాతానుగారు, చెన్నై | రూ. 2,000 |
| శ్రీ యం. జోసఫ్, రేపల్లె | రూ. 2,000 |
| పాస్టర్ డానియేల్‌గారు, ఒంగోలు | రూ. 1,500 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీ కె. చక్రవర్తి, హైదరాబాద్ | రూ 1,000 |
| శ్రీ కె. హనోక్, న్యూఢిల్లీ | రూ. 1,000 |
| శ్రీమతి రాణిప్రసాదరావు, రేపల్లె | రూ. 1,000 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీమతి విక్టోరియా, మార్కాపురం | రూ. 500 |
| శ్రీమతి మార్తామనోరమ, హైదరాబాద్ | రూ. 500 |
| శ్రీమతి రూత్ ఇవాంజలిన్, ఒంగోలు | రూ. 500 |
| శ్రీమతి అరుణమ్మ, ఒంగోలు | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్) | రూ. 300 |
| శ్రీమతి సువర్ణరత్నకుమారి, విజయవాడ | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| పాస్టర్ కె. జాన్‌మార్క్స్, క్రొత్తపట్నం | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి.విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |

## ఈ నెల ప్రశ్న - డిసెంబర్-2016

**హొగ్లా ఎవరి కుమార్తె?** (యెహోషువ)

(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**నవంబర్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

1) శ్రీమతి జయమ్మలాబాను, గుంతకల్, అనంతపురం జిల్లా 2) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం, ప.గో.జిల్లా 3) కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ 4) టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా 5) పాస్టర్ టి.విజయపాల్, నరసరావుపేట, గుంటూరు జిల్లా 6) బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా 7) పి. ఎస్తేర్‌రాణి, శంకవరప్పాడు, అద్దంకి, ప్రకాశం జిల్లా 8) ప్రత్తి అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా 9) కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా 10) కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా 11) బి. ప్రేమలత, కడప 12) రెవ. వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల, మహబూబ్‌నగర్‌జిల్లా 13) ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు 14) పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట, గుంటూరు జిల్లా**

| | |
|---|---|
| పాస్టర్ టి.ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 100 |

చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము